ప్రజాభూమి
ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com



కమనీయంగా ఒంటిమిట్ట సీతారాముల కల్యాణ మహోత్సవం...
సతీసమేతంగా హాజరైన సీఎం చంద్రబాబు

కడప | సంపుటి:01 | సంచిక:140 | శనివారం | ఏప్రిల్ 12, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-
published from Kadapa, Kakinada, Vijayawada, Ananthapuramu, Eluru Circulated at AndhraPradesh & Telangana













# వాడమ్మాడు.. వీడు కొన్నాడు..

-వీడు అమ్మాడు...నేను కొంటున్నాను...
-నేనమ్ముతున్నాను... వేరేవాడు కొంటున్నాడు ..
-పది రూపాయలకు అమ్మి, అరవై రూపాయలవి తింటున్నాడు...
-అమ్మే వాడిని బలవంతం చేయలేదు...
-ఈ బియ్యం తినలేక ..ఉచితం కాబట్టి అమ్ముకుంటున్నాడు...

-అధికారుల తనిఖీలు మాములే...
-ఇవన్నీ ప్రభుత్వాలకి తెలియకుండానే జరుగుతాయా...?
-అంతా చేతులు మారడమే...
-ఏ చేయి తడపాలో తడిపితే అంతా అయిపోతుంది...
-ఇది రేషన్ మాఫీయా వారి మాటలు...
-మరి ఈ అధికార వ్యవస్థలెందుకు...
-ఇంటిటింటికీ వెళ్లి బియ్యం ఇవ్వడమెందుకు...
-ప్రజల సొమ్మే ప్రజలకు ఇచ్చి ఈ మాయలేమిటి ..
-పేదవాడు తినలేని బియ్యం పరాయి దేశాలు తింటున్నాయే...

-ఈ బియ్యం అక్కడ వారికి రుచిస్తున్నాయా...
-తినలేనప్పుడు ఇన్ని తిప్పలెందుకు...
-ఇన్ని తెల్ల రెషన్ కార్డులెందుకు..
-ఇంత మంది అధికారుల పర్యవేక్షనెందుకు...
-ఇక ప్రభుత్వమే ఉండేదేందుకు...?

(రామమోహన్ రెడ్డి,సంపాదకులు)

"లచ్చులో... లచ్చులో...హే లచ్చులో లచ్చన్నాఈ లుచ్చాగాళ్ల రాజ్యంలో బిచ్చగాళ్ల బతుకులాయేలచ్చులో లచ్చన్నాఈ లుచ్చాగాళ్ల రాజ్యంలో బిచ్చగాళ్ల బతుకులాయే"అన్న చందాన ఈ రేషన్ మాఫీయా గాళ్ల రాజ్యంలో పేదల బ్రతుకులు బిచ్చగాళ్ల లాగా అవుతున్నాయని చెప్పడానికి సిగ్గుచేటు.

మిగతా 2లో

## తమిళనాడులో బీజేపీ-అన్నాడీఎంకే పొత్తు: అమిత్ షా



న్యూఢిల్లీ:తమిళనాడులో అన్నాడీఎంకే, బీజేపీ పొత్తు ఖరారు అయింది. వచ్చే ఏడాది జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఈ రెండు పార్టీలు కలిసి పోటీ చేయనున్నాయి. ఈ మేరకు కేంద్ర మంత్రి అమిత్ షా అధికారిక ప్రకటన చేశారు. పళనిస్వామి నాయకత్వంలోనే అన్నాడీఎంకే ఎన్నికలకు వెళుతుందని ఆయన స్పష్టం చేశారు.అన్నాడీఎంకే అధినేత పళనిస్వామి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలైతో కలిసి చెన్నైలో అమిత్ షా విలేకరుల సమావేశం నిర్వహించారు. 1998లో అప్పటి ముఖ్యమంత్రి జయలలిత నేతృత్వంలో బీజేపీ, అన్నాడీఎంకే కూటమిగా ఏర్పడి లోక్‌సభ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన విషయాన్నిఆయన గుర్తు చేశారు.ఈ పొత్తు కోసం అన్నాడీఎంకే ఎలాంటి షరతులు, డిమాండ్లు పెట్టలేదని అమిత్ షా తెలిపారు. అన్నాడీఎంకే అంతర్గత వ్యవహారాల్లో బీజేపీ జోక్యం చేసుకోదని స్పష్టం చేశారు. ఈ పొత్తు రెండు పార్టీలకు లాభదాయకమని ఆయన అభిప్రాయపడ్డారు. సీట్ల కేటాయింపు వంటి అంశాలను త్వరలో నిర్ణయిస్తామని వెల్లడించారు. స్టాలిన్ ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ విఫలమైందని, ప్రజల దృష్టిని మరల్చేందుకు సనాతన ధర్మం, త్రిభాషా విధానం వంటి అంశాలను తెరపైకి తెస్తోందని అమిత్ షా విమర్శించారు.

## వచ్చే వారం నుంచి రూపాయి ఖర్చు లేకుండా పట్టా రిజిస్ట్రేషన్: మంత్రి నారా లోకేశ్



ప్రజాభూమిప్రతినిధి, మంగళగిరి:-

వచ్చే వారం నుంచి రూపాయి ఖర్చు లేకుండా ఇంటి పట్టాలను రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని, రెండేళ్లలో ఇంటి పట్టా అమ్ముకునే హక్కు కూడా వస్తుందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. మన ఇల్లు-మన లోకేశ్ కార్యక్రమంలో భాగంగా నాలుగో రోజు మధ్యాహ్నం మంగళగిరి డాన్ బాస్కో స్కూల్ వద్ద ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన సభలో తాడేపల్లి మహానాడు ప్రాంతానికి చెందిన 430 మంది పేదలకు శాశ్వత ఇంటి పట్టాలు అందజేశారు. నేడు మొత్తం 1030 పేద కుటుంబాలకు శాశ్వత ఇంటి పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడారు. దశాబ్దాల కల అయిన శాశ్వత ఇంటి పట్టాలు అందించాలని ఇక్కడి ప్రజలు కోరారు. ఏడాదిలోగా బట్టలు పెట్టి మొదటి దశ ఇంటి పట్టాలు ఇస్తానని చెప్పా. 11 నెలల్లో హామీని నిలబెట్టుకునేందుకే మీ ముందుకు వచ్చా. గతంలో ఇంటి పట్టాల కోసం చెప్పులరిగేలా తిరిగారు. జిరాక్స్ లకు, అర్జీలకే వేలరూపాయలు ఖర్చు చేశారు. కానీ ఎవరూ పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వంలో యుద్ధప్రాతిపదికన కొలతలు తీశాం. ఆ వివరాలన్నీ వచ్చిన వెంటనే కేబినెట్ లో చర్చించి పాలసీ తీసుకువచ్చాం. వచ్చే వారం నుంచి ఇంటి పట్టాను రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ఒక్క రూపాయి ఖర్చుపెట్టకుండా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. రెండేళ్లలో పట్టాను అమ్ముకునే హక్కు కూడా మీకు వస్తుంది. దయచేసి ఎవరూ అమ్ముకోవద్దని విజ్ఞప్తి చేస్తున్నా. మన ప్రాంతం అద్భుతంగా అభివృద్ధి చెందుతుంది. అన్ని రంగాల్లో మంగళగిరిని దేశంలోనే నెం.1గా తీర్చిదిద్దుతాం. ఇందుకు మీ అందరి సహకారం కావాలి. మంగళగిరి ప్రజలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటా. మీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తానన్నారు.

# కూటమి ప్రభుత్వానిది సుపరిపాలన



## నేటి బంగారు కుటుంబాలే... రేపటి మార్గదర్శులు

-సమాజంలో ఆర్థిక అసమానతలు తగ్గాలి
-ఆగిరిపల్లి 'మార్గదర్శి-బంగారు కుటుంబం' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు

-ప్రజలకిచ్చిన మాట నిలబెట్టుకున్నామనే నమ్ముతున్నా
-పూలే స్ఫూర్తితో సంక్షేమ పాలన సాగిస్తున్నాం
-సంక్షేమంలో బీసీలకు అత్యధిక ప్రాధాన్యత
-సోషల్ మీడియాను దుర్వినియోగం చేస్తే సహించం
-చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తి చేస్తాం
-నూజివీడు నియోజకర్గంపై ప్రత్యేక శ్రద్ధ
-ఆగిరిపల్లి ప్రజావేదికలో ముఖ్యమంత్రి చంద్రబాబు
-ఘనంగా పూలే జయంతి వేడుకలు నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వం


ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాష్ట్రంలో సుపరిపాలన అందించేది కూటమి ప్రభుత్వం మాత్రమేనని, నాపైన ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెడతాననే విశ్వాసం ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ముఖ్యమంత్రి పదవి తనకు కొత్త కాదని, సమైక్యాంధ్రలో తాను చేసిన అభివృద్ధి చరిత్రలో నిలిచిపోతుందన్నారు. తనకు వేరే ఆశలు లేవని, మీ ప్రేమాభిమానాలు ఉంటే చాలని అన్నారు. మీ ఇంటికి పెద్దకొడుకుగా ఉంటానని చెప్పినట్టే రుజువు చేస్తున్నానని చెప్పారు. శుక్రవారం ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం వడ్లమానులో జరిగిన మహాత్మ జ్యోతీరావు పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి అక్కడ ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో మాట్లాడారు. చరిత్ర మరిచిపోలేని గొప్ప వ్యక్తి పూలే : చరిత్రలో శాశ్వతంగా నిలిచేపోయే చాలా కొద్ది మంది వ్యక్తుల్లో జ్యోతిరావు పూలే ఒకరు. బడుగు బలహీనవర్గాల ఆరాధ్య దైవం ఆయన.

మిగతా 2లో

## రాష్ట్రంలోని 66 మండలాల్లో వడగాల్పులు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-



రాష్ట్రవ్యాప్తంగా 66 మండలాల్లో రేపు (శనివారం) వడగాల్పులు వీస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ప్రజలు సాధ్యమైనంతవరకు ఎండకు దూరంగా ఉండాలని, ఎండలో బయటకు వెళ్లాల్సి వస్తే జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ఎక్కువగా మంచినీరు, మజ్జిగ, గ్లూకోజు, నిమ్మరసం, కొబ్బరినీరు, ORS వంటివి తీసుకోవాలంటూ సందేశాన్ని పంపించింది.మండలాల్లో వడగాల్పుల ప్రభావం: కృష్ణా జిల్లా గన్నవరం, కంకిపాడు, పెదపారుపూడి, ఉంగుటూరు, ఉయ్యూరు మండలాల్లో వడగాల్పుల ప్రభావం అధికంగా ఉంటుందని తెలిపింది. అల్లూరి-1, కాకినాడ-6, కోనసీమ-8, తూర్పుగోదావరి-3, పశ్చిమగోదావరి-1 ఏలూరు-7, కృష్ణా-9, ఎన్టీఆర్-4, గుంటూరు-14, బాపట్ల-7, ప్రకాశం-1 మండలాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ నెల 13 తేదీన 10 మండలాల్లో తీవ్రంగా, 108 మండలాల్లో స్వల్పంగా వడగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ తెలిపింది.41.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు: రాష్ట్రవ్యాప్తంగా ఇవాళ కడప జిల్లాలోని అట్లూరులో అత్యధికంగా 41.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయింది. ఆ తర్వాత ప్రకాశం జిల్లాలోని గుంటుపల్లిలో 41.2 డిగ్రీలు, నంద్యాల జిల్లా దొర్నిపాడు, పల్నాడు జిల్లా రావిపాడు 40.9 డిగ్రీలు, నెల్లూరు జిల్లా అయ్యపరెడ్డిపాలెంలో 40.7 డిగ్రీలు, ఏలూరు జిల్లా కామవరపుకోట, చిత్తూరు జిల్లా తవణంపల్లెలో 40.6 డిగ్రీలు, బాపట్ల జిల్లా వల్లపల్లిలో 40.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా మరో 25 ప్రాంతాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు రికార్డు అయినట్లు రాష్ట్ర విపత్తు నిర్వహణా సంస్థ వెల్లడించింది.

ప్రజాభూమి

## చేబ్రోలు కిరణ్ ను నారా లోకేశ్ పోషిస్తున్నారు: అంబటి రాంబాబు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
మాజీ ముఖ్యమంత్రి జగన్ భార్య భారతిపై దారుణ వ్యాఖ్యలు చేసిన ఐటీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్ ను మంత్రి నారా లోకేశ్ పోషిస్తున్నారని మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు అన్నారు. వైసీపీ నేతలపై సుదీర్ఘ కాలంగా కిరణ్ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నా ఎందుకు అరెస్ట్ చేయలేదని ప్రశ్నించారు. పోలీసుల అదుపులో ఉన్న మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ ను కలిసేందుకు నల్లపాడు పీఎస్ కు అంబటి వచ్చారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.మాధవ్ ను గత రాత్రి పోలీసులు ఎలా ట్రీట్ చేశారో తెలుసుకునేందుకు వచ్చానని అంబటి తెలిపారు. నల్లపాడు పీఎస్ నుంచి నగరపాలెం పీఎస్ కు మాధవ్ ను తరలిస్తామని పోలీసులు చెప్పారని వెల్లడించారు. కోర్టు ముందు ప్రవేశపెట్టే సమయంలో ఆయనను కలిసేందుకు అవకాశం కల్పిస్తామని చెప్పారని తెలిపారు.



# సూది కొండ అక్రమ తవ్వకాలు ఆపాలంటూ నిరసనలు

ప్రజాభూమి పలాస:
సూది కొండ అక్రమ తవ్వకాలుపలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి సూదికొండలో గత వారం రోజులుగా అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు జరుగుతున్నాయి.ఇదే ప్రాంతంలో గతంలో కొంతమంది గ్రావెల్ తవ్వకాలు చేసి కంకర తరలించిన సమయంలో గ్రామస్తులు,ప్రజాసంఘాలు మరియు పర్యావరణ ప్రేమికులు పెద్ద ఎత్తున గ్రావెల్ తవ్వకాలను వ్యతిరేకంగా పోరాటం చేసి స్థానిక పురపాలక సంఘం సహాయంతో కౌన్సిల్ తీర్మానం ఆమోదం చేసి జిల్లా కలెక్టర్ వారికి పంపించి గ్రావెల్ తవ్వకాలను నిలుపుదల చేయడం జరిగింది.అయితే ప్రస్తుతం కేంద్రియా విద్యాలయం నిర్మాణం కోసం అంటూ మరల సూదికొండలో గ్రావెల్ తవ్వకాలు జరుపుతు న్నారు.సూదికొండ,నెమలికొండ పలాస-కాశీబుగ్గ జంట పట్టణాలకు చారిత్రిక అనవాలుగా ఉన్నాయి.ఈ సూదికొండలో ఎన్నో రకాల ముగజీవాలు నివాసిస్తున్నాయి.తవ్వకాలు ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో జీవ వైవిధ్యం దెబ్బతిని పర్యావరణకు ముప్పు ఏర్పడుతుంది.సూదికొండ పరిసరప్రాంతాల్లో మరియు జంట పట్టణాలకు రాబోవు రోజుల్లో నీటికొరత ఏర్పడుతుంది.సూదికొండలో చుట్టూ చాలామంది నిరుపేదలు నివాస గృహాలు నిర్మించుకుని జీవిస్తున్నారు కొండ భాగం తవ్వడం వలన కొండ చరియలు విరిగిపడి ప్రాణనష్టం,ఆస్తినష్టం జరిగే అవకాశాలు ఉన్నాయి.కనుక తక్షణమే సూదికొండలో జరుగుతున్న గ్రావెల్ తవ్వకాలను నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈ రోజు స్థానిక పలాస ఆర్ డి ఓ గారికి పలాస-కాశీబుగ్గ వైస్సార్సీపీ పట్టణ అధ్యక్షులు శిష్టు.గోపీ,వైస్సార్సీపీ పలాస నియోజకవర్గం ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు అంబటి.ఆనందరావుల ఆధ్వర్యంలో సూదికొండ యువజనసంఘం ప్రతినిధుల వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీపాన.శ్రీరాములు,సీపాన.అఖిల్ బగాది.సింహాచలం,సీపాన.లోకేష్,కొనారి.ఆది,మల్ల.దిలీప్,జోగి.పవన్,దుమ్ము.రాజు,పిన మిటి.యర్రంనాయుడు,కూన.చిన్న,మోడిబోయిన,పొన్నాన.చిన్నారావు దుర్గారావు ఎన్.బాబూరావు ఎం.సింహాచలం ఎం.అసిరయ్య బి.తరకేశ్వరావు మొదలగువారు పాల్గొన్నారు.




# వాడమ్మాడు...వీడు కొన్నాడు...

మొదటిపేజీ తరువాయి
ఈ నెల ఏలూరు జిల్లా చాట్రాయి లో ఆ తరవాత విజయవాడలోని పటమట,సింగ్ నగర్ ప్రాంతంలో పట్టుబడిన రేషన్ మాఫీయా గాళ్ల తీరు చూస్తుంటే ప్రభుత్వం ఎంత అచేతనంగా ఉందొ అట్లే అర్ధమవు తుంది.రేషన్ అక్రమ రవాణా,పట్టుబడిన విధానాల పై ప్రజాభుమి సంచలనాత్మక కథనాలను అందిస్తుండగా కొంత మాఫీయా గాళ్ళు తమ పైశాచికత్వం చూపిస్తూ పేద ప్రజలను ఎంత చులకన భావనతో ఉన్నారో అన్న దానికి పై పాట అద్దం పడుతుందని చెప్పక తప్పడం లేదు.ఇక్కడ ఏది నీతి? ఒకడికి నీతి అయినది ఇంకొకడికి అవినీతి కావచ్చు.. ఒకడి సుఖం ఇంకొకడి కష్టం కావచ్చు. Everything is relative. ఏది నీతి.. ఏది పరబ్రహ్మను అర్థం చేసుకున్న బ్రహ్మజ్ఞానం? అంతా శూన్యం అంతా మిధ్య. అందులోనుండి పుట్టి గిట్టేదే జగమంత కల్పన. పూర్వమేప్పుడో మహనీయులు ఇలాంటి గొప్ప విషయాలు చెప్పడానికి ఉన్న పరమార్ధం ఇప్పుడిప్పుడే అవగతం చేసుకోవాలి.ఎందుకంటే వర్ధమాన పరిస్థితుల్లో ప్రజాస్వామ్య యుతంగా పరిపాలన చేస్తున్నామని చెప్పుకుని వారిని చూసి నీతి న్యాయం ధర్మం అన్నది ఆలోచన చేయాలి. పేద ప్రజల కోసం తెల్ల బువ్వ తినాలని నాడు స్వర్గీయ ఎన్టీఆర్ కిలో రెండు రూపాయల బియ్యం పథకాన్ని రూపకల్పన చేశారు. పనికి ఆహార పథకం అని ఇలా అనేక రకాలుగా పేద ప్రజల కడుపు నింపేందుకు ప్రభుత్వాలు ప్రజా పంపిణీ చేస్తుంటే అదే ప్రభుత్వం లో ఉన్న కొంతమంది నీతి లేని నేతలు, అవినీతి అధికారులు వల్ల రేషన్ మాఫీయా గాళ్ళు రెచ్చిపోతున్నారు.ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఆ పార్టీ నాయకులను ప్రసన్నం చేసుకుని పేదల పొట్టి కొట్టి పరాయి రాష్ట్రాలకు బియ్యం ఎగుమతి చేస్తూ యధేచ్ఛగా దోచుకుతింటున్న విషయం సంబందిత అధికారులకు స్పష్టంగా తెలిసినా ఎందుకు చర్యలు తీసుకోలేక పోతున్నారో అర్థం కానీ పరిస్థితి దాపరించింది. అయితే ఈ బియ్యం కేటుగాళ్ళలో కొంతమంది తాము చేస్తున్నది తప్పేమిటని అంటుంటే ఈ అధికార వ్యవస్థ ఎంతలా దిగజారిపోయిందో అవగతం కావడం లేదు.నిస్సిగ్గుగా వాడు అమ్ముతున్నాడు... వీడు కొంటున్నాడు... వీడు అమ్ముతున్నాడు...మేము కొని పరాయి వాడికి అమ్ముకుంటున్నామని ఎంత ఇదిగా చెబుతున్నారో తెలిస్తే అచ్చర్య పడాలో సిగ్గుపడాలో రేషన్ బియ్యం సక్రమంగా సరఫరా కోసం ఏర్పాటు చేసిన యంత్రాంగమే సమాధానం చెబితే చక్కగా ఉంటుందని అంటున్నారు కొందరు ప్రజలు. అమ్మేవాడు పది రూపాయలు తీసుకుని 60 రూపాయల రేటుతో వేరే బియ్యం కొనుగోలు చేసి తింటుంటే ఇక్కడ బలవంతం ఎక్కడ ఉందని చెప్పుకొస్తున్నారు ఈ అక్రమ దారులు. ఇది కూడా నిజమే కాబోలు మరి. రేషన్ బియ్యం తినలేక అమ్ముకునే వాడికి ఉచితంగా ఎందుకు ఇవ్వాలో ప్రభుత్వ అధికారులకు తెలియదా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇలా అమ్ముతున్న బియ్యం కొనుగోలు చేసి తరలిస్తుంటే అధికారులు తనిఖీల పేరుతో వస్తుంటారు పోతుంటారు ...తాము చేసేది చేస్తుంటాం అని బాహాటంగా అంటుంటే ఇక రేషన్ బియ్యం పంపిణీ కోసం ఇంత పెద్ద ఎత్తున ప్రభుత్వ యంత్రాంగం అవసరమా అన్న ఆలోచన లో ప్రజలు ఉన్నారు చాట్రాయి గ్రామంలో ఉన్న చైతన్యం అన్ని గ్రామాలలో ఉంటే పేద ప్రజల బియ్యం పక్కదారి పట్టకుండా ఉంటాయని మెజార్టీ ప్రజలు అనుకుంటున్నారు.ధర్మాజీ గూడెంలో ,చింతలపూడి, జంగారెడ్డిగూడెం లోని మొత్తం అధికార ఘనం అండగా ఉంటున్నా రనే ఆరోపణ లలో కొంత వాస్తవం లేక పోలేదు. అక్కడ రెవెన్యూ పోలీస్ మరీ దగ్గరుండి అన్ని వ్యవహారాలు చక్కబెడుతుం డగా ఏలూరు జిల్లా సీవిల్ సప్లై అధికారులు బియ్యం మాఫీయా గాళ్లతో చీకటి ఒప్పందాలు చేసుకున్న ట్లు కూడా బహిరంగ ఆరోపణలు వినిపిస్తున్నాయి. అదే తరహాలో ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం కూడ చూసి చూడ నట్లు వ్యవహరించడం మూలాన రేషన్ మాఫీయా యథేచ్ఛగా అక్రమ రవాణా చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నా పట్టుబడుతున్న రేషన్ బియ్యం, డాన్ లంటూ బెదిరింపులు ,వెకిలి చేష్టలకు దిగుతుంటే అధికార యంత్రాంగం నిస్సే ష్టులై ఉన్నారనే భావన ప్రజల్లో నుండి వ్యక్తమవుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో పేదవాడు అర్థాకలితో చావల్సిందేనన్న ధోరణి కనిపిస్తుంది. కూటమి ప్రభుత్వం దార్శనికుడైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో కూడా ఈ పాపాత్ములు పేదల బియ్యం దోచుకు తింటుంటే ఇక పేదవాడికి తిండి తిప్పలు తప్పవన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# కూటమి ప్రభుత్వానిది సుపరిపాలన

మొదటిపేజీ తరువాయి
198 ఏళ్లయినా ఇంకా పూలే జయంతి జరుపుకుంటున్నామంటే అదే ఆయన మనకు ఇచ్చిన స్ఫూర్తి. స్త్రీ విద్యకు ఆ రోజుల్లోనే అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. తన సతీమణిని ప్రోత్సహించి దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా చేశారు. బాల్య వివాహాలు, సతీసహగమనాలకు వ్యతిరే కంగా పోరాడారు. రైతుల కష్టాలు తీర్చేందుకు కృషి చేశారు. అంబేద్కర్ సైతం ఆదర్శంగా తీసుకుని ఆయన బాటలో నడిచారంటే పూలే గొప్పతనం అర్థం చేసుకోవచ్చు. రాష్ట్రంలో బీసీలకు న్యాయం చేసింది ఎన్టీఆర్ : పూలే బాటలోనే మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు రాష్ట్రంలో మహిళా విద్యకు పెద్దపీట వేసి ఏకంగా మహిళా విశ్వవిద్యాల యాన్ని స్థాపించారు. తెలుగుదేశం పార్టీ స్థాపించే వరకు బీసీలకు న్యాయం జరగలేదు. బీసీలకు జరుగుతున్న అన్యా యాన్ని మొదటగా గుర్తించింది ఎన్టీఆర్. రాష్ట్రంలో బీసీలకు న్యాయం చేస్తున్న ఏకైక పార్టీ టీడీపీ. టీడీపీకి వెన్నుముక బీసీలు... బీసీలను ఆదరించే బాధ్యత టీడీపీది. తనతో సహా ప్రధాని నరేంద్ర మోదీ, ఉప ముఖ్య మంత్రి పవన్ కల్యాణ్... ఇలా అందరం బీసీల కోసం ఆలోచిస్తున్నాం... వారి కోసం పనిచేస్తున్నాం. బీసీల రక్షణ బాధ్యత టీడీపీది : అట్రాసిటీ యాక్ట్ ద్వారా ఎస్సీ, ఎస్టీలకు ఎలా అయితే రక్షణ కల్పిస్తున్నామో, త్వరలో బీసీల కోసం ప్రత్యేకంగా రక్షణ చట్టాన్ని తీసుకువస్తాం. దీనిపై సబ్ కమటీ వేశాం. ఆ నివేదిక ఆధారంగా చట్టాన్ని రూపొందిస్తాం. స్థానిక సంస్థల్లో బీసీలకు మేం 34 శాతం రిజర్వేషన్లు ఇస్తే, గత ప్రభుత్వ హయాంలో 24 శాతానికి తగ్గించారు. మేం మళ్లీ 34 శాతానికి మళ్లీ రిజర్వేషన్ పెంచుతాం. నామినేటెడ్ పోస్టుల్లో 33 శాతం బీసీలకు రిజర్వేషన్ అమలు చేస్తాం. బీసీలకు ఎంతో చేశాం... ఇంకా చేస్తాం : నాయి బ్రాహ్మిణ్ ఫెడరేషన్, ఎంబీసీ ఫెడరేషన్, బీసీలకు కార్పోరేషన్లు, బీసీ భవన్‌లు, బీసీలకు ప్రత్యేక ప్రణాళిక, బీసీ విద్యార్థులకు రెసిడెన్షియల్ స్కూళ్లు, మత్స్యకార పిల్లల కోసం ప్రత్యేకంగా రెసిడెన్షియల్ స్కూళ్లు, విదేశాల్లో చదువుకునేలా రూ.15 లక్షలు ఒక్కో విద్యార్థికి ఆర్థిక సాయం, పోటీపరీక్షలకు ప్రిపేర్ అయ్యే అభ్యర్థులకు కోచింగ్, అలాగే బీసీ స్టడీ సర్కిళ్లు ఏర్పాటు చేసింది టీడీపీ. డీఎస్సీకి ప్రిపేర్ అయ్యే అభ్యర్థులకు ప్రతి జిల్లా నుంచి 220 మందికి కోచింగ్ అందిస్తాం. ఆదరణ-3ని తీసుకువస్తాం. బీసీల ఆదాయం పెరిగేలా ప్రత్యేక కార్య క్రమాలు : బీసీల కులవృత్తులు దెబ్బతిన్నాయి. వారి ఆదాయం పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు తీసుకువస్తున్నాం. కల్లుగీత కార్మికులకు మద్యం షాపులు కేటాయిస్తున్నాం. నేతన్నలకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. బీసీలకు సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకునేందుకు 2 కిలోవాట్లకు రూ.80,000, 3 కిలోవాట్లకు రూ.98 వేలు ప్రత్యేకంగా సబ్సిడీ ఇస్తున్నాం. దేవాలయాల్లో పనిచేసే నాయిబ్రాహ్మిణ్‌లకు రూ.15,000 ఉన్న వేతనాన్ని రూ.25,000 వేలు చేశాం.
ఆగిరిపల్లిలోనూ అన్నా క్యాంటిన్ : అందరి ఆకలి తీర్చేందుకు అన్నా క్యాంటిన్లు పెట్టాం. మీ గ్రామంలోనూ త్వరలోనే అన్నా క్యాంటిన్ పెడతాం. డ్వాక్రా సంఘాలు నా మానస పుత్రికలు... లక్ష మంది మహిళల్ని పారిశ్రామిక వేత్తలు చేయాలనుకుంటున్నా. మా అమ్మ కష్టాలు ఎవరికీ కలుగకూడదని దీపం-2 పథకం కింద ఉచితంగా 3 సిలండర్లు ఏడాదికి ఇస్తున్నాం. ఎంతమంది పిల్లలుంటే అంతమంది పిల్లలకు 'తల్లికి వందనం' పథకం కింద రూ.15,000 చొప్పున ఇస్తాం. అన్నదాతలకు మే నెల నుంచి ఏడాది రూ. 20,000 ఇస్తాం. అలాగే మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో పరిహారం ఇస్తాం. సంపద సృష్టించి సంక్షేమానికి ఖర్చు పెడతాం. అప్పులు చేసి సంక్షేమ పథకాలు అమలు చేస్తే రాష్ట్రం మరింత నష్టపోతుంది. పార్థసారధికి అండ గా ఉంటాను : నూజివీడు నియోజవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసే వరకు మంత్రి పార్థసారధికి అండగా ఉంటాను. నూజివీడులో జనాభావృద్ధి కూడా తగ్గుతోం దని, ప్రతి దంపతులు కనీసం ఇద్దరు చొప్పున పిల్లల్ని కనాలి. చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు గత ప్రభుత్వ హయాంలో కోర్టు వివాదాల్లో చిక్కుకుపోయింది. మేము ఆ వివాదాలు త్వరగా పరిష్కారమయ్యేలా చూసి... ప్రాజెక్టు పూర్తి చేస్తాం. స్వేచ్ఛను దుర్వినియోగం చేసుకోవద్దు : సోషల్ మీడియా నేరస్తులకు అడ్డాగా మారింది. సోషల్ మీడియా ద్వారా ఎవరి వ్యక్తిత్వ హననం చేసినా వాళ్లకు అదే చివరి రోజు అవుతుంది. పిల్లలను మంచి పౌరులుగా తల్లిదండ్రులు తీర్చిదిద్దాలి. తప్పు చేసిన వాళ్ల విషయంలో చంఢశాసనుడిగా ఉంటా. వివేకానంద రెడ్డిది గుండెపోటు అని మొదట జరిగిన ప్రచారాన్ని నమ్మి మోసపోయా, తర్వాత తెలిసింది అది గొడ్డలి పోటు అని. తప్పుడు ప్రచారం చేసినా, తప్పుగా మాట్లాడినా చర్యలు తప్పవు. గత ప్రభుత్వ హయాంలో ఎవరూ స్వేచ్ఛగా తిరగలేదు. మా ప్రభుత్వంలో ఇచ్చిన స్వేచ్ఛను ఎవరూ దుర్వినియోగం చేసుకోకండి.




# విత్తన సేకరణ దినోత్సవం..సొంత పొలాల్లో పీఎండిఎస్ నవధాన్యా సాగు

ప్రజాభూమి పలాస:
వజ్రపు కొత్తూరు మండలం లో సైనూరు యూనిట్ మహదేవిపురం గ్రామం లోశుక్రవారం, తేదీ 11-4-2025, నాడు ఎన్ ఎఫ్ ఎస్ డి ఏ ధనుంజయ రావు మరియు డిజిటల్ ఎల్ టు పవన్ ఆద్వర్యంలో రైతు సాధికార సంస్థలో లో భాగం అయిన ప్రకృతి వ్యవసాయ సంస్థ లో నవాధాన్యాల సాగు అతి కీలకమైన పాత్ర వహిస్తుంది కావున కెడర్ జి సరస్వతి సొంత పొలం ఎకరం భూమి కోసం 25 రకాల విత్తనాలు 30 కేజీ లు విత్తన సేకరణ దినోత్సవం లో భాగంగా సేకరించిన పద్ధతి వీడియో క్లిప్పింగ్, ఫొటోస్ ద్వారా డాక్యుమెం టైజేషన్ చేస్తూ రైతుల సమక్షంలో విత్తన జాతులు, రకాలు , మోతాదు వివరించి నవధాన్యాల ఉపయోగాలను వేసుకునే విధానాన్ని తెలియజేయడం హాజరైన వారు ఐ సి ఆర్ పి జి సరస్వతి, ఎం పుష్పలత మరియు గ్రామం లో గల రైతులు పాల్గొన్నారు.



## నేటి బంగారు కుటుంబాలే... రేపటి మార్గదర్శులు

ప్రజాభూమిప్రతినిధి,నూజివీడు/ఆగిరిపల్లి :-
సమాజంలో ఉన్నత స్థాయిలో ఉన్న 10 శాతం మంది అట్టడుగున ఉన్న 20 శాతం పేదలను పైకి తీసుకొచ్చేందుకు ముందుకు రావాలని సీఎం చంద్రబాబు నాయుడు మరోసారి పిలుపునిచ్చారు. పేద కుటుంబాల్లో వెలుగు తెచ్చేవరకు అండగా ఉంటానని, నేడు బంగారు కుటుంబానికి ఎంపికైన వారి పిల్లలే సహకారం అందిస్తే రేపు మార్గదర్శకులుగా తయారుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. సమాజంలో ప్రజల మధ్య ఆర్థిక అసమానతలు తగ్గాలని అభిప్రాయపడ్డారు. ఏలూరు జిల్లా, నూజివీడు నియోజకవర్గం, ఆగిరిపల్లిలో జ్యోతిరావుపూలే జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం బంగారు కటుంబం-మార్గదర్శి కార్యక్రమంలో పాల్గొన్నారు. పేదలను ఆదుకునేందుకు ముందుకొచ్చిన మార్గదర్శులను సీఎం సన్మానించారు.
అనంతరం మాట్లాడుతూ....ఆగిరిపల్లిలోని 206 బంగారు కుటుంబాలకు వారి మార్గదర్శులు అండగా ఉంటారు. మొదటి దశలో రాష్ట్రంలోని 20 లక్షల కుటుంబాలను పేదరికం నుంచి తెచ్చేందుకు కృషి చేస్తున్నాం. పేదలను ఆదుకుని శాశ్వతంగా పైకి తీసుకొస్తే పూలేను గుర్తు పెట్టుకున్నట్లుగానే మార్గదర్శకులను గుర్తుంచుకుంటారు. ఒక స్థాయి వరకు సొంతానికి, వ్యక్తిగతంగా కష్టపడతాం, తర్వాత మంచి పేరు కోసం కష్టపడతాం. అలాంటి వేదిక కోసమే ఈ మార్గదర్శి-బంగారు కుటుంబం కార్యక్రమం. మార్గదర్శకులు ఓట్లు కోసం రావడం లేదు, పేరు కోసం ముందుకు వస్తున్నారు. అంబేద్కర్, పూలే, జగ్జీవన్ లాంటి మహానుభావుల జయంతి వేడుకలు నిర్వహించుకుంటూనే పీ4 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం.' అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.

## కమనీయంగా ఒంటిమిట్ట సీతారాముల కల్యాణ మహోత్సవం... సతీసమేతంగా హాజరైన సీఎం చంద్రబాబు



ప్రజాభూమిప్రతినిధి, ఒంటిమిట్ట
సీఎం చంద్రబాబు ఈ సాయంత్రం సతీసమే తంగా ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయంలో సీతారాముల కల్యాణ మహోత్సవా నికి హాజరయ్యారు. ప్రభుత్వం తరఫున ఆయన సీతారాములకు పట్టువస్త్రాలు సమర్పించారు. అంతకుముందు, ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆలయ వర్గాలు, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, తిరుమల ఆలయ ఈవో శ్యామలరావు, ఇతర అధికారుల స్వాగతం పలికారు. చంద్రబాబు, నారా భువనేశ్వరి సంప్రదాయ దుస్తులు ధరించి ఈ ఆధ్యాత్మిక వేడుకకు విచ్చేశారు. అనంతరం ఆయనకు ఆలయ వేదపండితులు తలపాగా చుట్టారు. సీతారాముల పట్టువస్త్రాలను తలపై పెట్టుకుని చంద్రబాబు దంపతులు ఆలయ ప్రదక్షిణలు చేశారు. పట్టువస్త్రాల సమర్పణ అనంతరం చంద్రబాబు దంపతులకు అర్చక స్వాములు వేదాశీర్వచనం పలికి అక్షింతలు చల్లారు. స్వామివారి తీర్థ ప్రసా దాలు అందజేశారు. ప్రత్యేకంగా రాముడు, సీత, లక్ష్మణుడితో కూడిన చిత్రపటాన్ని సీఎం దంపతులకు బహూకరిం చారు. ఈ కార్య క్రమాలు ముగిశాక చంద్రబాబు, నారా భువనేశ్వరి కల్యాణ మహోత్సవా నికి హాజరయ్యారు.



అక్టోబర్,



ప్రజాభూమి
ఎన్టీఆర్ ,కృష్ణా జిల్లా

## డాక్టర్ బీఆర్. అంబేడ్కర్ గురుకులం లో విద్యార్థులకు ప్రవేశ పరీక్ష

### ఏలేశ్వరం గురుకులం పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ చంద్ర శారద

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం లోని డా.బీ.ఆర్.అంబేడ్కర్ గురుకుల బాలికల పాఠశాల కళాశాలలలో 2025–2026 విద్యా సంవత్సరం లో 5 వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశ పరీక్ష ఏప్రిల్ –13 వ తేదీ అనగా ఆదివారం రాత మౌలిక పరీక్షలు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కంటిపూడి చంద్ర శారద ఒక ప్రకటనలో శుక్రవారం తెలిపారు.ఏప్రిల్ –13 వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు 5 వ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తామన్నారు. మధ్యాహ్నం 2 గంటల నుండి 4.30 గంటల వరకు ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రవేశ పరీక్ష జరుగుతుందని... దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు హాల్ టికెట్స్ మరియు ఆధార్ కార్డు తో పరీక్షకు హాజరు కాగలరని సూచించారు

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు బొల్లిన శ్రీనివాస్ కి అందించిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

ప్రజా భూమి జగ్గంపేట



స్థానిక రావులమ్మ నగర్ లోని టిడిపి కార్యాలయంలో గండేపల్లిమండలం ఎన్.టి రాజాపురం గ్రామానికి చెందిన బొల్లిన శ్రీనివాస్ కు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 1,23,893 రూపాయల చెక్కును బాధితుడికి శుక్రవారం అందజేసిన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద కుటుంబాలను ఆదుకుంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, కాకినాడ జిల్లా కార్యాలయ కార్యదర్శి బుర్రి సత్తిబాబు, మురారి ఉప సర్పంచ్ జాస్తి వసంత్, కాకినాడ జిల్లా విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయం వద్ద ఘనంగా అన్నదాన కార్యక్రమం

ప్రజా భూమి జగ్గంపేట

కాకినాడ జిల్లా జగ్గంపేటలోని పద్మనాభ నగర్ మంచినీటి చెరువుగట్టు వద్ద ఉన్నటువంటి శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయం వద్ద అన్నదానం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.దాతల సహకారంతో ఆలయం వద్ద ప్రతి శుక్రవారం అన్నదానం నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా జగ్గంపేటకు చెందిన జైపూర్ టి%ం% టిఫిన్ స్టాల్ నిర్వాహకులు పాలిక దుర్గారావు శ్రీమతి దేవి దంపతుల పెళ్లిరోజును పురస్కరించుకుని ఈ వారం అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ యొక్క అన్నదానానికి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా కనకదుర్గమ్మ తల్లి ఆలయ పంతులుగారు నరసింహమూర్తి మాట్లాడుతూ అన్నదానం కోటి గుడులు కట్టించినటువంటి పుణ్యం వస్తుందన్నారు. అన్నదానం వల్ల కాశీకి వెళ్ళినంత పుణ్యం లభిస్తుందన్నారు. అనంతరం ఆలయ చైర్మన్ రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి శుక్రవారం నాడు శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమంనిర్వహిస్తున్నామన్నారు. దీనిలో భాగంగా మీరు కూడా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.మీ ఇంట్లో ఎటువంటి శుభకార్యం అయిన సరే మీ సహాయ సహకారంతో మీ పేరు మీదా శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో అన్నసమారాధన నిర్వహిస్తామన్నారు.ఈ యొక్క అన్నదానాన్ని విజయవంతంగా జరిగించేందుకు దాతలు ముందుకు రావాలని ఆలయ కమిటీ చైర్మన్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు...

## విద్యనే ఆయుధంగా మలుచుకున్న గొప్ప యోధుడు మహాత్మ జ్యోతిరావు పూలే

### రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు)

ప్రజా భూమి జగ్గంపేట



సమాజంలో కులవ్యవస్థ నిర్మూలన, స్త్రీ,పురుషులకు సమాన హక్కుల కోసం ఎంతగానో పోరాడిన సామాజిక యోధుడు మహాత్మా జ్యోతిరావ్ పూలే అని రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) కొనియాడారు. జగ్గంపేట వారి కార్యాలయంలో మహాత్మా జ్యోతీరావ్ పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యనే ఆయుధంగా మలుచుకున్న గొప్ప యోధులు మహాత్మా జ్యోతిరావ్ పూలే స్త్రీల విద్య కోసం పోరాడిన వ్యక్తి ఆయనని ఆయనను స్ఫూర్తిగా తీసుకుని తెలుగుదేశం పార్టీ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తుందని రాష్ట్ర డైరెక్టర్ కొత్త కొండబాబు వెల్లడించారు.

## కృష్ణవరంలో రామాలయం పునర్నిర్మాణ కార్యక్రమానికి శంకుస్థాపన చేసిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

ప్రజాభూమి జగ్గంపేట



కిర్లంపూడి మండలం కృష్ణవరం గ్రామంలో రామాలయం శిథిలావస్థకు చేరడంతో కాకినాడ జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి బొదిరెడ్ల సుబ్బారావు ఆధ్వర్యంలో రామాలయం పునర్నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ హాజరై శంకుస్థాపన మహోత్సవం నిర్వహించారు. ఈ శంకుస్థాపనకు బుదిరెడ్ల శ్రీను దంపతులు పీటలపై కూర్చుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా బొదిరెడ్ల సుబ్బారావు మాట్లాడుతూ రామాలయం శిథిలావస్థకు చేరడంతో గ్రామస్తుల సహకారంతో రామాలయం పునర్నిర్మాణ కార్యక్రమం ప్రారంభించామని ముందుగా మా అభిమాన నాయకుడు జ్యోతుల నవీన్ చేతుల మీదుగా శంకుస్థాపన చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి ఎంపీపీ తోట రవి, జడ్పిటిసి తోట గాంధీ, ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు, చదరం చంటిబాబు, నీలం శ్రీను, అనుకుల శ్రీకాంత్, తూము కుమార్, బోదిరెడ్ల సుబ్బారావు, భూపాలపట్నం ప్రసాద్, సోమవారం మాజీ సర్పంచ్ జంపన సీతారామచంద్ర వర్మ, పాఠం శెట్టి రవి, పాఠం శెట్టి మురళీకృష్ణ, గంగిరెడ్ల దొరబాబు, గండే కాశీ విశ్వనాథ్, బొడ్డేటి సుమన్, కిర్లంపూడి మండల బిజెపి అధ్యక్షులు యడల రాంబాబు, కంచుమర్తి రాఘవ, మాజీ సర్పంచులు సేనాపతి సత్యనారాయణ మూర్తి, మామిడి కోదండరాముడు, కానాసి రామచంద్రరావు, సందక రాఘవ, తదితర నాయకులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## గ్రామ సంఘాల పనితీరును పరిశీలించిన సేర్ప్ అడిషనల్ డైరెక్టర్ రాజా ప్రతాప్ .

ప్రజా భూమి గండేపల్లి.



గండేపల్లి మండలం లోని నీలాద్రిరావుపేట గ్రామసంఘం మరియు గండేపల్లి గ్రామ సంఘాలను పరిశీలించడం జరిగినది, దీనిలో భాగంగా ఎన్యుమరేటర్ చేస్తున్న సర్వేని పరిశీలిచడం జరిగినది , అంతేకాకుండా నీలాద్రిరావుపేట గ్రామసంఘం లో ఉన్నతి ఋణం తీసుకుని స్కూల్ బ్యాగ్ ల యూనిట్ నిర్వహిస్తున్న సిద్దబత్తుల రత్నకుమారి అనే సంఘ సభ్యురాలి యొక్క యూనిట్ ని సందర్శించడం జరిగింది. ఈ కార్య క్రమం లో ఏపిఎం సన్యాసిరావు వలన మరియు సి సి లు వివొఎ లు హాజరు కావడం జరిగింది.

## తెలంగాణ కెనడా సంఘం , టొరంటో లో కనుల విందుగా అంగరంగ వైభవంగా శ్రీరామ నవమి విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలు







ప్రజాభూమి, కెనడాలోని గ్రేటర్ టొరంటో

తెలంగాణ కెనడా సంఘం (ఆధ్వర్యంలో కెనడాలోని గ్రేటర్ టొరంటో నగరంలో తెలంగాణ వాస్తవ్యులు ఉగాది పండుగ సాంస్కృతిక ఉత్సవాలు మరియు శ్రీరామ నవమి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు.ఈ సంబరాలను తెలంగాణ కెనడా అసోసియేషన్ ఎగ్జిక్యూటీవ్ కమిటీ ఆధ్వర్యంలో బోర్డు అఫ్ ట్రస్టీ మరియు వ్యవస్థాపక సభ్యుల సహకారంతో విజయవంతం చేసారు. ఉగాది పండుగ నాడు పురోహితులు నరసింహాచార్యులు శ్రోతలకు పంచాంగ శ్రవణం చేయగా శ్రీరామ నవమి నాడు పురోహితులు శ్రీకాంత్ కాసర్ల శ్రీ సీతా రాముల కల్యాణ ఉత్సవాలు జరిపించారు.ఈ సంవత్సరం మునుపెన్నడు లేనట్టుగా 13 సంవత్సరాల లోపు చిన్నారులకు స్పెల్లింగ్ ఛాలెంజ్ పోటిలను నిర్వహించారు. దీనికి చిన్నారుల నుంచి అనూహ్యమైన స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి “బెస్ట్ బ్రెయిన్స్” అధినేత రమేష్ న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. ఈ పోటిలో గెలిచిన చిన్నారులకు ట్రోఫిలను అందజేశారు.తెలంగాణ కెనడా అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ మన్నెం గారు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలను జరుపు కోవడం మూలంగా తెలంగాణ పండుగలని మరియు సాంప్రదాయాలను భావితరాలకు తెలియజేసి ముందుకు తీసుకు వెళ్లడానికి దోహదం చేస్తాయి అని వ్యక్తీకరించారు.

ఉగాది సంబరాలను సాంస్కృతిక కార్యదర్శి స్ఫూర్తి కొప్పు సహకారంతో శ్రీరంజని కందూరి మరియు కుమారి వరుణి గుజ్జుల నాలుగు గంటల పాటు యాంకరింగ్ చేసి ప్రేక్షకులను అలరించారు. ఈ ఉత్సవాల్లో సాంస్కృతిక కార్యక్రమాలకు అనూహ్యమైన స్పందన లభించింది. పలువురు పెద్దలు మరియు చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని వారి ప్రతిభను కనబరిచారు. ఇందులో భాగంగా, 135 కళాకారులు 23 వినూత్నమైన ప్రదర్శనలతో నాలుగు గంటల పాటు ప్రేక్షకులను అలరించారు. ఈ ఉత్సవాల్లో సాంస్కృతిక కార్యక్రమాల పోటీలకు ప్రేక్షకుల నుండి మంచి స్పందన లభించింది. వేడుకలో గెలిచిన వారందరికీ చివరిలో బహుమతులు అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు లోకల్ బిజినెస్ లని కూడా ప్రతి వేడుకల్లో ప్రోత్సహిస్తు వస్తుంది. ఇందులో భాగంగా విభిన్నమైన విక్రేత స్టాల్స్ ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేశారు.

ఉగాది కార్యక్రమానికి విచ్చేసినవారందరికీ ఉగాది పచ్చడి మరియు భక్షాలతో కూడిన రుచికరమైన విందుభోజనం ఏర్పాటు చేయగా శ్రీరామ నవమి కల్యాణ ఉత్సవాలకు విచ్చేసినవారందరికీ వడపప్పు, పానకం తో కూడిన పండుగ భోజనాలు ఏర్పాటు చేశారు.శ్రీ సీతా రాముల కల్యాణ ఉత్సవాలను సాంస్కృతిక కార్యదర్శి శ్రీమతి స్ఫూర్తి కొప్పు సహకారంతో %ుజూ% పాలక మండలి సభ్యుల సహకారంతో విజయవంతం చేసారు.ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ కమిటీ అధ్యక్షులు శ్రీ శ్రీనివాస్ మన్నెం, ఉపాధ్యక్షులు శ్రీ శంతన్ నారెళ్ళపల్లి, కార్యదర్శి శ్రీ శంకర్ భరద్వాజ పోపూరి, సాంస్కృతిక కార్యదర్శి శ్రీమతి స్ఫూర్తి కొప్పు, సంయుక్త కార్యదర్శి శ్రీ ప్రణీత్ పాలడుగు, కోశాధికారి శ్రీ రాజేష్ అర్ర, సంయుక్త కోశాధికారి నాగేశ్వరరావు దలువాయి, డైరెక్టర్లుశ్రీరంజని కందూరి, శ్రీ కోటేశ్వర్ చెటిపెల్లి, ఆనంద్ తొంట, శరత్ యరమల్ల, బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ చైర్మన్ నవీన్ ఆకుల, బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ సభ్యులు పవన్ కుమార్ పెనుమచ్చ, మాధురి చాతరాజు, రాము బుధారపు, వ్యవస్థాపక కమిటీ చైర్మన్ హరి రావుల్, వ్యవస్థాపక సభ్యులు దేవేందర్ రెడ్డి గుజ్జుల, కోటేశ్వర రావు చిత్తలూరి, శ్రీనివాస తిరునగరి, వేణుగోపాల్ రోకండ్ల, రాజేశ్వర్ ఈద, విజయ్ కుమార్ తిరుమల పురం, అఖిలేష్ బెజ్జంకి, ప్రభాకర్ కంబాలపల్లి మరియు ప్రకాష్ చిట్యాల పలువురు సంస్థ శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణం

### వేలాదిగా హాజరైన భక్తులు

### భక్తులందరికి తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదం, ముత్యంతో కూడిన తలంబ్రాల పంపిణీ









వైభవంగా శ్రీ సీతారాముల ఉత్సవర్ల శోభాయాత్ర

ప్రజా భూమి ఒంటిమిట్ట:

ఒంటిమిట్ట శ్రీ కోదండరాముడి బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం సాయంత్రం శ్రీ సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. వేలాదిగా హాజరైన భక్తులు స్వామివారి కల్యాణోత్సవాన్ని తన్మయత్వంతో తిలకించారు. రాములవారి కల్యాణానికి సంబంధించి సీతమ్మవారి కోరికను శాస్త్రరీత్యా తెలిపే కాంతకోరిక కార్యక్రమాన్ని 6 గంటలకు వేదిక మీద అర్చకులు నిర్వహించారు. సాయంత్రం 6.30 గంటలకు ఎదుర్కోలు ఉత్సవం నిర్వహించారు. రాత్రి 7 గంటలకు శ్రీ సీతారాముల కల్యాణం ప్రారంభమైంది. ముందుగా భగవత్ విజ్ఞాపనం, సభ అనుజ్ఞ, లోకకల్యాణం కోసం సంకల్పం చేయించారు. కల్యాణంలోని పదార్థాలన్నీ భగవంతుని మయం చేసేందుకు పుణ్యాహవచనం నిర్వహించారు. ఆ తరువాత రక్షాబంధనం, యజ్ఞోపవీతధారణ, వరప్రేశనం(కన్యావరణం), మధుపర్కార్చనం చేశారు. మహాసంకల్పం అనంతరం కన్యాదానం చేసి సీతారామచంద్రుల ప్రవరలను చదివారు. రాములవారి వంశస్వరూపాన్ని స్తుతించారు. అగ్నిప్రతిష్టాపన తరువాత సీతా రాముల తల మీద జీలకర్ర, బెల్లం ఉంచి శాస్త్రోక్తంగా కల్యాణ వేడుక నిర్వహించారు. తరువాత మంగళాష్టకం, చూర్ణిక పఠించి, మాంగళ్యసూత్ర పూజ, మంగళసూత్రధారణ, అక్షతారోపణం చేపట్టారు. స్వామి నివేదన, వేదస్వస్తి, మహదాశీర్వచనంతో కల్యాణఘట్టం పూర్తయింది.

స్వామివారి కల్యాణోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం సాయంత్రం శ్రీ సీతారాముల ఉత్సవమూర్తుల శోభాయాత్ర ఆలయం నుండి కల్యాణవేదిక వరకు వైభవంగా జరిగింది. మంగళవాయిద్యాలు, భజనలు, కోలాటాల నడుమ శోభాయాత్ర వేడుకగా సాగింది. శ్రీవేంకటేశ్వర భక్తి ఛానల్లో శ్రీ సీతారాముల కల్యాణాన్ని ప్రత్యక్ష ప్రసారం చేశారు భక్తులందరికి తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదం, ముత్యంతో కూడిన తలంబ్రాల పంపిణీ

కల్యాణవేదిక ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గ్యాలరీల్లో కూర్చుని శ్రీ సీతారాముల కల్యాణాన్ని తిలకించేందుకు విచ్చేసిన భక్తులందరికి శ్రీవారి సేవకులు తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదం, ముత్యంతో కూడిన తలంబ్రాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో టీటీడీ చైర్మన్ శ్రీ బీఆర్ నాయుడు, ఈవో శ్రీ జే. శ్యామల రావు, అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో శ్రీ వీరబ్రహ్మం, వై ఎస్ ఆర్ జిల్లా కలెక్టర్ శ్రీ శ్రీధర్, జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.







ప్రజాభూమి


## శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయ నిర్మాణం భూమి పూజ ఆహ్వాన పత్రిక విడుదల

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



లక్ష్ముడుగూడెం పంచాయితీ కుమారి గట్టు శ్రీ విజయ గణపతి ఆలయ ఆవరణలో నూతనంగా నిర్మించనున్న శ్రీ రమా సహిత వీర వెంకట సత్యనారాయణ స్వామి ఆలయ నిర్మాణ భూమి పూజ ఆహ్వాన పత్రికను విడుదల చేశారు. శ్రీవిజయ గణపతి ఆలయ ఆవరణలో శుక్రవారం సాయంత్రం ఆలయ అర్చకుడు అనిపెద్ది రామకృష్ణ శర్మ వేదమంత్రోచ్ఛారణల మధ్య జరిగిన ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో బిజెపి పోలవరం నియోజకవర్గ కన్వీనర్ కొండేపాటి రామకృష్ణ మాట్లాడుతూ విజయ గణపతి ఆలయ ఆవరణ ఒక ప్రసిద్ధ ఆధ్యాత్మిక కేంద్రంగా రూపుదిద్దుకునే దిశగా ఇప్పటికే శివాలయం నిర్మాణం కాగా, త్వరలోనే శ్రీ రమసహిత వీర వెంకట సత్యనారాయణ స్వామి ఆలయం, కళ్యాణ శ్రీకారం చుట్టడం ఈ ప్రాంత ప్రజలు అదృష్టంగా భావించాలన్నారు. ఆలయ కమిటీ సభ్యుడు పెనుగుర్తి సోంబాబు మాట్లాడుతూ కొమ్ముగూడెం కు చెందిన స్థలదాత ఆలపాటి దుర్గారావు కుమ్మరి గట్టుమీద 38 సెంట్లు స్థలాన్ని ఆలయ నిర్మాణాలకు అందించారని, ఇప్పటికే ఈ స్థలంలో శ్రీ విజయ గణపతి ఆలయం, శివాలయం నిర్మాణం జరిగాయని అని చెప్పారు. కాగా తాజాగా 15 సెంట్లు భూమిలో కళ్యాణ మండపం, ఐదు సెంట్ల భూమిలో శ్రీ రమా సహిత వీర వెంకట సత్యనారాయణ స్వామి ఆలయం నిర్మాణం జరుగుతుందని చెప్పారు. శ్రీ రమా సహిత వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవాలయం నిర్మాణ భూమి పూజకు ఈ నెల 30వ తేదీన శుభ ముహూర్తం నిర్ణయించినట్లు ఆలయ అర్చకుడు అని పెద్ది రామకృష్ణ శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థలదాత ఆలపాటి దుర్గారావు, బిజెపి నాయకులు దొమ్మేటి లక్ష్మీ జనార్దన్ రావు, కోసూరి రాజేష్, కోసూరి నరేష్, దొమ్మేటి సత్యనారాయణ, ప్రగడ ప్రభాకర్, విజయ గణపతి ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి. తహసిల్దార్ పివి.చలపతిరావు.

ప్రజాభూమి, బుట్టాయగూడెం




రైతులు తాము పండించిన ధాన్యాన్ని అమ్ముకునే క్రమంలో దళారుల బారిన పడకుండా, ప్రభుత్వం ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ పివి. చలపతిరావు అన్నారు. మండలం లోని జైనవారిగూడెంలో రబీ సీజన్ ధాన్యం కొనుగోలు కార్యక్రమముపై స్థానిక రైతు సేవా కేంద్రం నందు శుక్రవారం గ్రామ సర్పంచ్ తాటి సీత అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు.ఈ కార్యక్రమములో మండల తహసిల్దార్ పి వి చలపతిరావు మాట్లాడుతూ ఈ సీజన్లో బుట్టాయిగూడెం మండలం పరిధిలో 36 ఎకరాలలో వరి సాగు నమోదు అయిందని, రైతులు పండించిన ధాన్యం దళారులకు అమ్మి మోసపోకుండా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రైతులందరూ కూడా ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి ముత్యాలరావు మాట్లాడుతూ మండలం పరిధిలో నూతి రామన్నపాలెం, లక్ష్మడుగూడెం, మర్లగూడెం గ్రామాలలో ఈ రబీ సీజన్లో వరిసాగు చేయడం జరిగిందని తెలిపారు. రైతులు తప్పనిసరిగా విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు చేయించుకోవాలని తద్వారా వ్యవసాయ అనుబంధ శాఖలకు సంబంధించిన ప్రతి సేవను కూడా భూమి కలిగిన ప్రతి రైతు కూడా వినియోగించుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా అటవీ భూములు మరియు డీ–నమున పట్టాలు భూములు కలిగిన రైతులు కూడా తప్పనిసరిగా విశిష్ట సంఖ్య నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతు సేవా కేంద్రం సహాయకులు ఎం. సురేష్, ధాన్యం కొనుగోలు కేంద్రం సూపర్వైజర్ కె. సాయిబాబు, సివిల్ సప్లైస్ ఆర్ ఐ పద్మావతి, గ్రామ రెవెన్యూ అధికారి మరియు గ్రామ రైతులు హాజరయ్యారు.

## ఏలూరులో కదం తొక్కిన ముస్లిం సోదరులు

### వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా గళమెత్తిన ప్రజలు.

ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి




వక్ఫ్ సవరణ బిల్లును తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, ఏలూరులో ముస్లిం సమైక్య వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం గొప్ప ఉత్సాహంతో భారీ ర్యాలీ నిర్వహించబడింది.ఏలూరు పాత బస్టాండ్‌లోని కర్బలా మైదానంలో ప్రారంభమైన ఈ ర్యాలీ, ఫైర్ స్టేషన్ సెంటర్ వరకు ఊహించని ఉత్సాహంతో కొనసాగింది. ప్లకార్డులు పట్టుకుని, నినాదాలతో నగరాన్ని మార్మోగించిన వారు బిల్లుపై తమ ఆగ్రహాన్ని వ్యక్తపరిచారు.వక్ఫ్ సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని, ముస్లింల హక్కులను రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. అనేకమంది ముస్లిం పెద్దలు, యువకులు, మహిళలు చిన్నపిల్లలతో సహా అందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వీరితోపాటు వైయస్సార్సీపి నాయకులు పాల్గొని ప్రసంగించి వారి మద్దతు తెలిపారు అనంతరం ముస్లిం పెద్దలు కలెక్టరేట్ లోని అధికారులను కలిసి వినతి పత్రం అందజేశారు

## మండపేటలో మహాత్మ జ్యోతిరావు పూలే 199 వ జయంతి వేడుక

ప్రజా భూమి మండపేట



మహాత్మ జ్యోతిరావు పూలే 198 వ జయంతి సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఛైర్మన్ కామన ప్రభాకరరావు ఆధ్వర్యంలో శుక్రవారం మండపేట లోని పెద్దకాలువ వంతెన వద్ద ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభ లో కామన ప్రభాకర రావు మాట్లాడుతూ ఆనాడే జ్యోతిరావు పూలే గొప్ప విద్యావేత్త అన్నారు. అంతే కాక అయన గొప్ప సామాజిక సంస్కర్త అని, అంటరానితనం పై, కులవ్యవస్థ పై పోరాటం చేసిన మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. ముఖ్యంగా అణగారిన మహిళల కోసం, స్త్రీ విద్య కోసం పాటు పడిన గొప్ప నేత అని కొనియాడారు. ప్రతి స్త్రీ తన కుటుంబ సభ్యులకు విద్యను నేర్పించిననాడే ఆయనకు మనం ఇచ్చే ఘనమైన నివాళి అని పేర్కొన్నారు. ఆయన భార్యను మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలి గా చేసి స్త్రీ ల విద్య కోసం పాటు పడిన గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటు పడాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మిఠాయి లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమం లో చిలకా రాజు,పి శ్రీనివాస్,కే .రామారావు, మారగంటి అది లక్ష్మి,కే పోలమ్మ,వి, వెంకట రమణమ్మ, పిట్టా లక్ష్మి, గంటి సూరమ్మ,వి మంగమ్మ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆగిరిపల్లిలో ముఖ్యమంత్రికి ఘన స్వాగతం

ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి

నూజివీడు నియోజకవర్గంఆగిరిపల్లిలో పలు కార్యక్రమాలలో పాల్గొనే నిమిత్తం విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. శుక్రవారం ఉదయం 10.40 ని. లకు హెలికాప్టర్ ద్వారా అగిరిపల్లి చేరుకున్న ముఖ్య మంత్రికి రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి రాష్ట్ర గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, , రాష్ట్ర బి. సి. సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత, నూజివీడు బ్రాండ్ ఐన మామిడిపండ్ల బుకే లు అందించి స్వాగతం పలికారు. అనంతరం ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), పత్సమట్ల ధర్మరాజు, డా. కామినేని శ్రీనివాస్, సొంగా రోషన్ కుమార్, ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్, ఏలూరు రేంజి ఐజి జి.వి.జి. కిషోర్ కుమార్, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఎస్పీ కె. ప్రతాప్ శివకిశోర్, జిల్లా జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి, సబ్ కలెక్టర్ స్మరణ రాజ్, కావు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారావు, మాజీ శాసనసభ్యులు గన్ని వీరాంజనేయులు, ఘంటా మురళి రామకృష్ణ, పీతల సుజాత, ముద్దరబోయిన వెంకటేశ్వరరావు, ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు.



## ఏలూరును పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి సహకరించండి

**- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి.**

ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి.

ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి సహకరించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఏలూరు జిల్లా ఆగిరిపల్లిలో జీరో పావర్టీ– పీ4 ప్రారంభోత్సవ ప్రజావేదిక కార్యక్రమంలో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో పరిశ్రమలు నెలకొల్పేందుకు అవసరమైన అన్ని వనరులు అందుబాటులో ఉన్నాయని, భూముల ధర ఎక్కువగా ఉండటం వల్ల పారిశ్రామిక వేత్తలు ముందుకు రావడం లేదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూములను కేటాయించేందుకు ప్రభుత్వం సహకరించాలని ఎంపీ మహేష్ కుమార్ కోరారు. పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా యువతకు స్థానికంగానే ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి అవకాశం ఉందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్



తెలిపారు. అలాగే సాగు, తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విన్నవించారు. "ఎక్కడో వ్యాపారం చేసుకుంటున్న మా నాన్న పుట్టా సుధాకర్ యాదవ్ ని టీటీడీ చైర్మన్ చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుంది, బీసీ సామాజిక వర్గానికి చెందిన మా నాన్న సుధాకర్ యాదవ్ ని టీటీడీ చైర్మన్ చేయడం అంటే ఆషామాషీ కాదని, బీసీలను రాజకీయంగా పైకి తీసుకురావాలనే సదుద్దేశంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అవకాశం కల్పించారు. అలాగే కడప జిల్లాలో మూడుసార్లు అసెంబ్లీ టికెట్టు ఇచ్చి సుధాకర్ యాదవ్ ని ఎమ్మెల్యేను చేశారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన నన్ను ఎక్కడి నుంచో తీసుకొచ్చి ఏలూరు ఎంపీగా పోటీ చేయించి గెలిపించారు. మంచి మంచి కార్యక్రమాలు మా అందరితో ముందుండి నారా చంద్రబాబు నాయుడు చేయిస్తున్నారని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని ఆదర్శంగా తీసుకున్న యువనేత నారా లోకేష్ రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలల వ్యవధిలోనే నాలుగు లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టే పరిశ్రమలు రాష్ట్రాన్ని తీసుకొచ్చారని ఎంపీ మహేష్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమం అమలు జరుగుతున్నాయి అంటే ఎన్డీఏ కూటమిలో ఒక్క ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యపడిందని ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఎంపీ మహేష్ కుమార్ స్పష్టం చేశారు. అలాగే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు గతంలో టన్ను 13 వేలు ఉన్న పామాయిల్ ధర ఈ రోజు 21 వేలకు గిట్టుబాటు ధర తీసుకువచ్చామని ఎంపీ మహేష్ కుమార్ వెల్లడించారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలు

ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి



తన జీవితాన్ని భార్య సావిత్రిబాయి పులే సహకారంతో పోరాటం, ప్రతిఘటన, సంస్కరణకు అంకితం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచిన మహోన్నత వ్యక్తి మహాత్మా జ్యోతీరావ్ పులే అని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి కొనియాడారు. ప్రముఖ సంఘసంస్కర్త మహాత్మా జ్యోతీరావ్ పులే 198వ జయంతి వేడుకలను ఏలూరు జూట్‌మిల్ సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, నగర మేయర్ షేక్ నూర్జహాన్‌లు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. తొలుత అక్కడవున్న జ్యోతీరావ్ పులే, సావిత్రిబాయి పులే కాంస్య విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ కుల, లింగ వివక్షతకు తావులేకుండా విద్యా సమానత్వం ద్వారానే సామాజిక, ఆర్థిక సమున్నతికి బాటలు పడతాయన్న పులే ఆలోచన విధానాన్ని కూటమి ప్రభుత్వం బాధ్యతాయుతంగా ముందుకు తీసుకెళ్తుందన్నారు. ముఖ్యంగా బీసీల పక్షాన పులే చేసిన అనేక పోరాటాలు, వారి అభ్యున్నతికి, పాలనాపరమైన న్యాయానికి కారణమయ్యాయని గుర్తుచేశారు. అటువంటి మహనీయుని స్మరించుకుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు ఎమ్మెల్యే చంటి చెప్పారు. నగర మేయర్ షేక్ నూర్జహాన్ మాట్లాడుతూ స్త్రీ విద్య కోసం పులే దంపతులు ఎన్నో పోరాటాలు చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారని, ఈ విషయం ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియడారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఎఎంసి ఛైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, రాష్ట్ర మాలల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, కో – ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు, టిడిపి నగర కార్యదర్శి రెడ్డి నాగరాజు, డివిజన్ ఇన్‌ఛార్జ్ కప్పా ఉమామహేశ్వరరావు, నాయకులు ఆర్నేపల్లి తిరుపతి, చోడే బాలు, వీరంకి త్రినాథ్ పాల్గొన్నారు.

## పూలే ఆశయాలకు అనుగుణంగా బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషిచేసిన జగన్ ప్రభుత్వం

**మార్గాని ఎస్టేట్లో ఘనంగా పూలే 198వ జయంతి ఘన నివాళి అర్పించిన డాక్టర్ గూడూరి, రౌతు, జేఏసీ చైర్మన్ మార్గాని నాగేశ్వరరావు**

**వైయస్సార్సీపి జిల్లా మహిళా అధ్యక్షురాలుగా నియమితులైన మార్త లక్ష్మి**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం





పూలే ఆశయాలకు అనుగుణంగా పాలను సాగించి బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని రాజమండ్రి పార్లమెంటరీ నియోజక వర్గం ఇంచార్జ్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ అన్నారు. స్థానిక మార్గాని ఎస్టేట్స్ ప్రాంగణంలో మాజీ శాసనసభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ కార్యాల యంలో శుక్రవారం మహాత్మా జ్యోతిబాపూలే 198వ జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథులుగా రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, మాజీ శాసనసభ్యులు రౌతు సూర్యప్రకాశ రావు, ఉభయ రాష్ట్రాల బిసి జేఏసీ చైర్మన్ మార్గాని నాగేశ్వరరావు హాజరయ్యారు. మహాత్మ పూలే చిత్రపటానికి ముందుగా పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, బీసీల అభ్యున్నతి కోసం ఎనలేని కృషిచేసిన మహాత్మ జ్యోతిబా పూలే 198వ జయంతి జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే కు ఘన నివాళి అర్పిస్తున్నామన్నారు రాజమహేంద్రవరం లో కూడా పూలే కాంస్య విగ్రహాన్ని ఉభయ రాష్ట్రాల్లోనే తొలిగా నిర్మించుకోవడం కూడా ఈ సందర్భంగా మనం గుర్తు చేసుకోవాలని, అందుకు మార్గాని నాగేశ్వరరావు, రౌతు, నయనాల, జక్కంపూడిరామ మోహన్ రావు, ఉండవల్లి అరుణ్ కుమార్ తదితర నాయకులు ఎంతో కృషి చేశారన్నారు. అందరికీ మరొకసారి పూలే జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ పులేకు ఘన నివాళి అర్పిస్తున్నామన్నారు.జగనన్నను మళ్ళీ సీఎం చేయాలని, భరత్ రామ్ ను మళ్లీ గెలిపించాలని, పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలన్నారు.
మాజీ శాసన సభ్యులు రౌతు సూర్యప్రకాశ్ రావు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబా పూలే ఆశయాలకు అనుగుణంగా పాలన సాగించిన ఏకైక వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని, జగనన్న మన అందరికీ గర్వకారణంగా పాలన సాగించడం వల్లే పార్టీ అభివృద్ధి చెందిందన్నారు. బీసీల స్ఫూర్తిగా తొలి ఎంపీ గా మార్గాని భరత్ రామ్ ను బీసీ ఎంపీగా రాజమండ్రిలో చరిత్ర సృష్టించిన ఘనత వైయస్ జగన్ కు దక్కుతుందన్నారు. ఎంపీగా మార్గాని భరత్ రామ్ ఎంతో అభివృద్ధి సాధించారన్నారు. ఉభయ రాష్ట్రాల లోనే తొలిగా పూలే కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి కృషిచేసిన ఘనత ఉభయ రాష్ట్రాల బీసీ జేఏసీ చైర్మన్ మార్గాని నాగేశ్వరరావుకు దక్కుతుందన్నారు. రాష్ట్రంలోనే ప్రఖ్యాత వైద్యులు గా పేరు తెచ్చుకుని నిత్యం ఎంతో బిజీగా ఉండే డాక్టర్ గూడూరి శ్రీనివాస్ రాజకీయాల్లోకి వచ్చి జగనన్న బాటలో సేవలు అందించడం అభినందనీయ మన్నారు.వైయస్సార్సీపి జిల్లా మహిళా అధ్యక్షురాలుగా నియమితులైన మార్త లక్ష్మిని అభినందిస్తున్నామన్నారు. ఉభయ రాష్ట్రాల బీసీ జేఏసీ చైర్మన్ మార్గాని నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ దేశంలో పూలే, అంబేద్కర్ వంటి మహనీయులు పుట్టి ఉండకపోతే బడుగు బలహీన వర్గాల జీవితాలు మారక పోవచ్చన్నారు. ఉభయ రాష్ట్రాల్లోనే తొలిసారిగా రాజమండ్రిలో పూలే కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి అప్పటి మంత్రి జక్కంపూడి రామ్మోహన్రావు, అప్పటి ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్, అప్పటి ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశ రావు ఎంతో కృషి చేశారన్నారు. కార్యక్రమంలో నాయకులు ఇన్చార్జిలు మహిళా నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఆదిత్య యూనివర్సిటీ కంప్యూటర్ అప్లికేషన్స్ ప్రాజెక్ట్ఎక్స్పో 2 కె 25.

ప్రజా భూమి గండేపల్లి.

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విశ్వవిద్యాలయం కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగం ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ ఎక్స్పో టూకె 25 ఒక రోజు ప్రాజెక్టు ప్రదర్శన ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ ప్రో. ఛాన్సలర్ ఎం. శ్రీనివాస్ రెడ్డి,వైస్ ఛాన్సలర్ ఎం.బి. శ్రీనివాస్,ప్రో వైస్ ఛాన్సలర్ (అకాడమిక్స్) రమాశ్రీ, డీన్ సంజయ్ డోలా, విభాగాధిపతి ఎం. వంశీకృష్ణ, విచ్చేసి ఈ వర్క్‌షాప్ ఘనంగా ప్రారంభించారు ఎం.సి.ఏ నాలుగవ సెమిస్టర్ విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్ట్ లు ఎంతో విజ్ఞానదాయకంగా ఆకట్టుకున్నాయి. మొదటి సంవత్సరం ఎం.సి.ఏ విద్యార్థులకు ఈ ప్రాజెక్టులు ఎంతో ప్రేరణ కల్గించాయి. ఈ ప్రాజెక్టు ఎక్స్పో





ద్వారా ఎంతో విజ్ఞానం పొందామని అనేక నూతన అంశాలను తెలుసుకోవడానికి మా విద్యార్థుల ఆలోచనలు పరస్పరం పంచుకోవడానికి ఎంతో ఉపయోగపడింది అని విద్యారులు ఆనందం వ్యక్తం చేసారు. ఇటువంటి ప్రాజెక్టు ఎక్స్పో లు తరుచు నిర్వహించాలని అతిధులు సూచించారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగం సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## భారత్ నూతన తయారీ రంగాన్ని ప్రోత్సహిస్తున్న దేశ ప్రధాని
### బీజేపీ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు.



ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు
ప్రత్తిపాడు లో ఆంధ్రా భద్రాది సమీపంలో బీజేపీ మండల కార్యదర్శి అడపా కృష్ణార్జున నూతనంగా ఏర్పాటు చేసుకున్న భారత్ ఎలక్ట్రిక్ వాహనాలు షోరూమ్ ను బీజేపీ కాకినాడ జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వర రావు శుక్రవారం ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశం లో ప్రధాని మోడీ యువ పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించేందుకు భారత్ తయారీ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం ప్రజలు భారత్ ఎలక్ట్రిక్ వాహనాలు అధిక ప్రాధాన్యత ఇచ్చి ఎక్కువ సంఖ్యలో వాటిని వినియోగిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ సింగిలీదేవి సత్తిరాజు, కామర్స్ చిరంజీవి,మండల పూర్వ అధ్యక్షులు కంద వీరాస్వామి,జిల్లా కార్యదర్శి కొల్లా శ్రీనివాస్, గున్నాబతుల రాజబాబు,ఇంటి బాబూరావు,ఉషారాణి, రామ కృష్ణ యాదవ్,చింతకుల రామకృష్ణ, హరే రామ్,చోడుశెట్టి రమేష్,గౌతు చిన్న, యార్లగడ్డ వెంకట్రాయుడు , మదినే బాబ్జీ, సాపశెట్టి లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఐలాజ్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి
### ఐలాజ్ రాష్ట్ర కార్యదర్శి బుగత శివ



ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు.
మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా శుక్రవారం ఆల్ ఇండియా లాయర్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ (ఐలాజ్) ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సభను ప్రత్తిపాడు లో ఘనంగా నిర్వహించారు .తోలుతమహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐలాజ్ రాష్ట్ర కార్యదర్శి బుగత శివ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే మహిళా విద్యకు పాటుపడ్డారని, దేశంలో సంఘ సంస్కరణలకు శ్రీకారం చుట్టారని అన్నారు. అలాగే మహాత్మా జ్యోతిరావు పూలే అణగారిన ప్రజల అభివృద్ధి కోసం తన జీవితాన్ని త్యాగం చేశారని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఐలాజ్ రాష్ట్ర కార్యదర్శి బుగత శివ, ట్రెజరర్ అవసరాల దేవి, ఐలాజ్ రాష్ట్ర నాయకులు జోగా ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అయ్యప్ప స్వామి పుట్టినరోజు సందర్భంగా స్వామివారిని దర్శించుకున్న వైసిపి నేత ముదునూరి



ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు
ప్రతిపాడు మండలం ధర్మవరం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి వారి పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం 108 కలశాలతో బోనాలు కార్యక్రమంలో పాల్గొని అయ్యప్ప స్వామి భక్తులు దర్శనం చేసుకున్నారు. ఎం.ఎం.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అండ్ ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ముదునూరి మురళీకృష్ణం రాజు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని ముదునూరి సీతారామరాజు కూడా స్వామి వారి దర్శనం చేసుకున్నారు. అయన తో పాటు ఎంపీటీసీ నానిపల్లి చంటి ,కోలా తాతబాబు ,బొల్లు నాగేశ్వరరావు ,పోకనటి వెంకటేశ్వరరావు ,జువ్వల దొరబాబు , నల్ల వెంకటేష్ ,దాడి పుత్తయ్య ,3 వార్డ్ నెంబర్ కుప్పిన శ్రీను,ఉర్లంకల చంద్రం తిమ్మిశెట్టి రాజా ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## 13న విద్యుత్ సరఫరా అంతరాయం
### జగ్గంపేట విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి వీరభద్రరావు.

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం.
ఏలేశ్వరం మండలం, అడ్డతీగల మండలంలోని కొన్ని గ్రామాలాలో గల విద్యుత్ వినియోగదారులకు విజ్ఞప్తి.ఆదివారం ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్తు నిలిపివేస్తున్నాం....వచ్చే ఆదివరం అనగా 13వ తేదీ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఏలేశ్వరంవిద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న వై ఆర్ సి, జి వి పాలెం సిపిడబ్ల్యూఎస్ ఫీడర్లు పై ఉన్న చెట్లను ఫాదులను తొలగించటానికి ఏలేశ్వరం నగర పంచాయతీ పరిధిలో గల రాజమండ్రి కాలనీ, చైతన్ నగర్, క్వారీ పేట, పాటు సి. రాయవరం, రమణయ్యపేట, గుంటువానుపాలెం, ఈ. ఎల్ పురం, కిమ్మూరు, సారంపేటపాడు, పులిగోగులపాడు జె. అన్నవరం గ్రామాల పరిధిలో ఉన్నా వ్యవసాయ విద్యుత్ సర్వీసులుకు, పంచాయతీ వాటర్ వర్క్ సర్వీస్‌లకు విద్యుత్ సరఫరా నిలిపి వేయ బడుతున్నట్లు జగ్గంపేట విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి వీరభద్రరావు శుక్రవారం ఒక పర్యటనలో తెలిపారు .ఈ విషయాన్ని వినియోగదారులు గ్రహించి ఆయా గ్రామ ప్రజలు మంచినీటిని ఇతర సౌకర్యాలను శనివారం ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ విషయాన్ని వినియోగదారులు గ్రహించి విద్యుత్ శాఖ వారికి సహకరించ వలసిందిగా ఆయన ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## రాచపల్లి అపిత కుచాంభా సమేత అరుణాచలశ్వర స్వామి వారి దేవస్థానములో అయ్యప్ప స్వామి జన్మ దిన పురస్కారం.

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు
ప్రత్తిపాడు మండలం రాచపల్లి అపిత కుచాంభా సమేత అరుణాచలశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప జన్మదిన పురస్కారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతి థిగా దండపాణి గురు స్వామి కుమారుడు కుమార వేలు గురు స్వామి హాజరయ్యారు ఈ సందర్భంగా గురు స్వామి డాక్టర్ కందా నానాజీ మాట్లాడుతూ మనమంతా అందరి బంధువులం అయ్యప్ప సేవకులం అంటూ కులమత బేధాలు లేకుండా అయ్యప్ప స్వామి మాలధారణ చేసిన భక్తులకు అన్నదానం మరియు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారికి వేలు గురు స్వామి వారి చేతుల మీదుగా ఘనంగా సత్కరించడం జరిగిందని ఆయన అన్నారు.ఆకలితో ఉన్న వాడికి అన్నదానం చేయండి లేక ఆర్థికంగా సహాయపడండి అంటూ అయ్యప్ప భక్తులకు వివరించారు.అదే విధంగా పెద్దాపురం మన ఇల్లు కాకినాడ ఆశ్రమంలో కూడా అనేక అన్నదాన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమానికి పలు గ్రామాల నుండి అయ్యప్ప భక్తులు విశేషంగా పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ రామాయణం పారాయణ చేయాలి

ప్రజా భూమి గండేపల్లి.
రామాయణంలో ఉన్న విశిష్ట పాత్రల ఆదర్శాలను నిత్యజీవితంలో ఆచరించి, దివ్యమైన జీవితాన్ని గడపడానికి ప్రతి ఒక్కరూ రామాయణం పారాయణ చేయాలని శ్రీ సత్యసాయి సేవా సంస్థల జిల్లా విద్యా విభాగ సమన్వయకర్త లోలభట్టు శ్రీనివాసరాజు పిలుపు నిచ్చారు. శ్రీరామనవమి ఉత్సవాల మూడో రోజు కార్యక్రమంలో భాగంగా రాత్రి రంగంపేట ఎడిబి రోడ్డు పక్కన గల బీసీపేట రామాలయం వద్ద రామాయణం పారాయణ విశిష్టతను తెలుపుతూ ఆయన మాట్లాడారు. భగవాన్ శ్రీ సత్యసాయిబాబా బృందావనంలో రామ సుధా స్రవంతి అనే ప్రసంగాలలో ఉన్న ముఖ్యాం శాలను భక్తులకు వివరించారు. వ్యక్తి ధర్మము, కుటుంబ ధర్మము, సామాజిక ధర్మము, మొదలగు సర్వధర్మముల యొక్క ఏకత్వమే రామ తత్వమనే సత్యాన్ని నిరూపించినదే రామాయణం అన్నారు. ప్రతి మానవుడు సమాజంలో ఏ విధంగా జీవించాలి, కుటుంబంలో ఏ విధమైన ఐకమత్యాన్ని పొందాలి, మానవత్వంలో వ్యక్తిత్వాన్ని ఏ రీతిగా అభివృద్ధి పరుచుకోవాలి, ఇవన్నీ రామాయణంలో ఉన్న మహా సూత్రములేనని, ఇవి మన వ్యక్తిత్వంలో రూపొందినప్పుడే కుటుంబంలో ఆదర్శవంతమైన వ్యక్తిగా రూపొందుతామని, ఆదర్శవంతమైన కుటుంబాన్ని అనుభవించినప్పుడే సమాజంలో ఆదర్శ ప్రాయమైన మహావీరుడుగా రూపొందుతామని, ఈ విధంగా ప్రవర్తించే రాముడు ఆదర్శ పురుషుడుగా రూపొందినాడన్నారు. తల్లిదండ్రులను, గురువులను, మహిళలను, ఏ విధంగా గౌరవించాలి, వారి మంచి మాటలు ఏ విధంగా ఆచరించాలి, సోదర ప్రేమ, దాస్యభక్తి, భార్యాభర్తల అనుబంధాలు, ప్రజా సంక్షేమానికి రాజు యొక్క బాధ్యతలు, తదితర అంశాలను వివరించారు. రమించే ఆత్మయే రామ స్వరూపం, సత్య వాక్ పరిపాలకులు లక్ష్మణ, భరత, శత్రుఘ్నులు, రామాయణానికి మూలం కామ క్రోధాలే, సత్య, ధర్మ,



స్వరూపులే సీతా రాములు, శాంతుడు, గుణవంతుడు, హనుమంతుడు, రామ తత్వమే ప్రాణతత్వం అనే భగవాన్ సత్యసాయి రామాయణ ప్రసంగాలను భక్తులకు సోదాహరణలతో వివరించారు. ఐదు రోజులపాటు జరిగే రామాయణ ప్రసంగ కార్యక్రమాలను రంగంపేట సబ్ జోన్ కన్వీనర్ మల్రెడ్డి వీర్రాజు, శ్రీ మణికంఠ క్షేత్రం పీఠాధిపతి చొల్లంగి అర్జునరావు గురుస్వాములు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమాలలో చొల్లంగి సత్యనారాయణ, భీమరాజు, సూరిబాబు, గౌన్యాల గోవిందరావు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిమహాత్మ జ్యోతిరావు పూలే: ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం
ఏలేశ్వరం మండల ప్రజాపరిషత్ లో కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే 198 వ జయంతి సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయం యందు ఆయన చిత్రపటానికి ఏలేశ్వరం మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు, కాకినాడ జిల్లా ఎంపీపీ ల సంక్షేమ సంఘం అధ్యక్షులు గొల్లపల్లి నరసింహమూర్తి(బుజ్జి) శుక్రవారం పూలమాల వేసి ఘనంగా నిలవాలని అర్పించారు. ఈ



సందర్భంగా గొల్లపల్లి మాట్లాడుతూ బలహీనవర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే వారి హక్కుల సాధన కోసం అహర్నిశలు కృషిచేసి పోరాటం చేశారంటారు. ఆయన పోరాటాన్ని నేటి యువత అలవర్చుకొని ముందుకు సాగాలని గొల్లపల్లి బుజ్జి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం ఎంపీడీఓ కే. సూర్యనారాయణ జె అన్నవరం పీహెచ్ వైద్యాధికారులు శ్రీలక్ష్మీ, పాపారావు బి. సత్యనారాయణ సిబ్బంది పాల్గొన్నారు

## మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో కాకినాడ జిల్లా లో ఏలేశ్వరం 4వ స్థానం
### అధికారులను సన్మానించిన ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం
ఏలేశ్వరం మండలంలోని గ్రామీణ ప్రాంతంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పలు అభివృద్ధి పనులకు కాకినాడ జిల్లా లోనే మండలానికి 4 వ స్థానం తీసుకొచ్చినందుకు ఎంపీడీఓ కె సత్యనారాయణ న్ని ఏపీవో లు చేసిన సేవలకు ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి అలియాస్ బుజ్జి శుక్రవారం అభినందించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గొల్లపల్లి మాట్లాడుతూ ఏలేశ్వరం మండలంలో 11 పంచాయతీలు రూరల్ ప్రాంతంలో ఉన్నాయన్నారు. ఆయా పంచాయితీలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు చేపట్టి త్రికరణ పూర్తి చేస్తున్నందుకు గాను కాకినాడ జిల్లాలో నాలుగో స్థానాన్ని ఏలేశ్వరం మండలాన్ని తీసుకువచ్చి నందుకు వార్ని ఈ సందర్భంగా అభినందించారు. మండలం లో ఇంకా చేపట్టవలసిన చేస్తున్న పలు అభివృద్ధి



కార్యక్రమాలను దరిద్ర పూర్తి చేసి ఈ కార్యక్రమంలో పాల భాగస్వామి అయిన కూలీలకు త్వరితగతిన పేమెంట్లు జరిపి వారి జీవనోపాధికి కృషి చేయాలి అన్నారు. ఎక్కడైతే ప్రజలకు ఎటువంటి సౌకర్యం కావాలో గ్రామాలలో గ్రామ సభలను నిర్వహించి వారి అభిప్రాయాలు సేకరించి ఉన్నతాధికారులకు వాటి ఎస్టిమేట్లు పంపించి మంజూరు చేయించాలన్నారు. ప్రస్తుత 2025 26 ఆర్థిక సంవత్సరానికి గాను ఏలేశ్వరం రూరల్ ప్రాంతాలలో ప్రజలకు ఇంకా ఎటువంటి సౌకర్యాలు కల్పించాలో అధికారులు తరచూ ఆ గ్రామాలను సందర్శించి ప్రజల అభిప్రాయాలను సేకరించాలన్నారు. కోటమి ప్రభుత్వంలో గ్రామ పంచాయతీలు అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.
దీనిలో భాగంగా గ్రామపంచాయతీలలో మంచినీటి సౌకర్యం విద్యుత్తు మృగాలను అభివృద్ధి ఇంటర్నల్ సీసీ రోడ్లను నిర్మించడం వీధి దీపాలను ఏర్పాటు చేయడం అలాగే యువతకు ఉపాధితో పాటు క్రీడలలో ప్రావీణ్యత కల్పించేందుకు అధికారులు కృషి చేయాలని కాకినాడ జిల్లా ఎంపీపీల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి(బుజ్జి) అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం వారిని అభినందిస్తూ మెమొండ్లతో పాటు దుస్సాల్వను కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నేతలు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే జన్మదిన వేడుకలు

ప్రజాభూమి గండేపల్లి.
గండేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ చలగళ్ల దొరబాబు అధ్యక్షతన ఎంపీడీవో నాతి బుజ్జి ఆధ్వర్యంలో ఘనంగా జ్యోతిరావు పూలే జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జ్యోతి రావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన చేపట్టిన సామాజిక సంఘ సంస్కరణల గురించి, సేవలను స్మరించుట జరిగినది. మండల పరిషత్ అధ్యక్షులు చలగళ్ళ పద్మనాభుడు (దొరబాబు) మాట్లా డుతూ జ్యోతి రావు పూలే ,సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసారనితెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాతి బుజ్జి మాట్లాడుతూ గొప్ప సంఘ సంస్కర్త, మహిళలు కోసం హక్కులు



కోసం, అంటరానితనాన్ని రూపుమాపుటలో గొప్ప మహోన్నతమైన వ్యక్తి అని కొనియా డారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి కె. చంద్రరావు, కార్యాలయ సిబ్బంది, ఎమ్. రామకృష్ణంరాజు, ఎమ్. ఏ.పి.ఓ, ఎన్. ఆర్. జి. యన్. సిబ్బంది పాల్గొన్నారు.

## మండల పరిషత్ అధికారానికి పదోన్నతి

ప్రజా భూమి గండేపల్లి
గండేపల్లి మండలం పరిషత్ అభివృద్ధి అధికారి గా పనిచేయుచున్న నాతి బుజ్జి, వారికి డివిజనల్ డవల్పెమెంట్ అధికారి (డి ఎల్ డి ఓ) గా పదోన్నతి పొంది యున్నారు. శ్రీయుత కమీషనర్, పంచాయతీ రాజ్ రూరల్ డవల్పెమెంట్ (పి.ఆర్) వారు ప్రమోషన్ ఉత్తర్వులు జారీ చేసి యున్నారు. నాతి బుజ్జి డి ఎల్ డి ఓ గా ప్రమోషన్ వచ్చినందులకు గాను జగ్గంపేట శాసన సభ్యులు జ్యోతుల నెహ్రూ , కాకినాడ జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ మండల పరిషత్ అధ్యక్షులు చలగళ్ళ పద్మనాభుడు ప్రత్యేక అభినందలు తెలిపారు. ఇతర ప్రజా ప్రతినిధులు, పరిపాలన అధికారి, కార్యాలయ



సిబ్బంది, ఎ.పి.ఓ (ఎన్.ఆర్.జి.యస్). మరియు సిబ్బంది అభినందనలు తెలియజేశారు. నాతి బుజ్జి పదోన్నతి పొందినందుకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గెజిటెడ్ అధికారుల సంఘం నాయకులు అభినందనలు తెలిపారు.

## ఫోక్స్ చట్టంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి.
### జే అన్నవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యురాలు డాక్టర్ ఎస్. లక్ష్మి పిలుపు





ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం.
ఫోక్సో చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జై అన్నవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యురాలు ఎస్ శ్రీలక్ష్మి పిలుపునిచ్చారు. ఈ మేరకు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పడాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చైల్డ్ సేఫ్టీ ప్రోగ్రాంలో ఫోక్సో చట్టంపై అవగాహన సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లితండ్రులను తమ పిల్లలకు మంచి చెడులపై మొదట నుండి స్నేహ వాతావరణం లో తెలియజేయాలని పిలుపునిచ్చారు. చట్టంపై అవగాహన కల్పించడం ద్వారా ప్రతి ఒక్కరికి ధైర్యంగా ముందుకు వచ్చేందుకు అవకాశం ఉంటుందన్నారు. దీంతో పోక్సో చట్టంపై పూర్తి అవగాహన ఉన్ననాడు నేరం చేసేందుకు ప్రతి ఒక్కరూ భయపడతారన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించడంతోపాటు గుడ్ టచ్,బ్యాడ్ టచ్ అనే అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. ట్రస్ట్ డైరెక్టర్ కే శ్రీనివాస్ మాట్లాడుతూ పెద్దాపురం డివిజన్లో ఇప్పటివరకు నాలుగు అవగాహన సదస్సులు నిర్వహించమన్నారు. ఇందులో ఏలేశ్వరంలో జరిగిన అవగాహన సదస్సులు వైద్య సిబ్బందితోపాటు వైద్యులు కూడా తమ అభిప్రాయాలు వెల్లడించడంతో ఈ అవగాహన సదస్సు లక్ష్యాన్ని మరింత చేరువైనట్లు అయిందన్నారు. ఈ సదస్సులో ఆరోగ్య పరిరక్షకుడు టి వీరన్న, ఆరోగ్య సందర్శకురాలు కె దైవ కృప, హెల్త్ అసిస్టెంట్లు బి రాజేంద్రప్రసాద్, ఈ జగదీష్, పి నాని బాబు, ఎన్ రాజేంద్రప్రసాద్, డి రాజు, ఎమ్ ఎల్ హెచ్ పి లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, ట్రస్ట్ సభ్యులు కే వెంకటప్రసాద్, ఏం లక్ష్మీదేవి, ఎం సౌందర్య తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వినాయక సరస్వతి విగ్రహ ఆవిష్కరణ చేసిన ఎన్ డి ఏ కూటమి శ్రేణులు

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు
ప్రత్తిపాడు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వినాయక, సరస్వతీ దేవతామూర్తుల విగ్రహాలను స్థానిక ఎన్డీఏ కూటమి శ్రేణులు శుక్రవారం ఏర్పాటు చేశారు.పాఠశాల కమిటీ చైర్మన్ చిట్రా రాంబాబు ఆధ్వర్యంలో ఈ విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం శుక్రవారం జరిగింది. .రిబ్బన్ కట్ చేసి విగ్రహాలను ఆవిష్కరించిన బి. జె. పి నియోజకవర్గ ఇన్చార్జ్ సింగిలి దేవి సత్తిరాజు ,సిబిఎన్ ఆర్మీ అధ్యక్షులు యాళ్ళ జగదీష్ చేసారు. ఈ



కార్యక్రమంలో , మాజీ సర్పంచ్ లు యాళ్ల విశ్వేశ్వరరావు, మూర వరప్రసాద్, మాజీ ఎంపిటిసి వీరబాబు, మదినే దొరబాబు, చెలంకూరి భాను, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులువెలుగుల కొండలరావు, జెడ్డ రాజేంద్ర , రావూరి తాతాజీ,గోవింద నాయుడు, కింగ్ బాబు, మదినే స్వామి తదితరులు పాల్గొన్నారు

## మెగా డీఎస్సీ ఆన్లైన్ ఉచిత కోచింగ్ కు 15 లోపు దరఖాస్తు చేసుకోండి

ప్రజా భూమి, లేపాక్షి

వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మెగా డీఎస్సీ పరీక్షల కు ఆన్లైన్ లో ఉచిత శిక్షణకు ఈనెల 15 లోపు దరఖాస్తు చేసుకోవాలని సత్యసాయి జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధికారిక అధికారిణి నిర్మల జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ లో అర్హత సాధించిన శ్రీ సత్య సాయి జిల్లా వాసులు మాత్రమే ఉచిత ఆన్లైన్ శిక్షణకు అర్హులన్నారు. వెనుకబడిన తరగతులు, ఈ డబ్ల్యూ ఎస్ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు తో పాటు టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ మార్కుల జాబితాలు జతపరచాలని పేర్కొన్నారు. మెగా డీఎస్సీ ఆన్లైన్ ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకునేవారు టెట్ మార్కుల జాబితా, నేటివిటీ సర్టిఫికెట్, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రము, ఆధార్ కార్డు, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటో లు ఈనెల 15 లోపు శ్రీ సత్య సాయి జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధికారిక కార్యాలయములో దరఖాస్తు పత్రాలను అందజేయాలన్నారు. మరిన్ని వివరాలకు 939214 1545 సెల్ ఫోన్ నెంబర్ కు ఫోన్ ద్వారా గాని, నేరుగా గాని కార్యాలయ సమయములో సంప్రదించాలని అధికారిణి నిర్మల జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు.

## లేపాక్షి పీహెచ్సీలో గర్భవతులకు వైద్య పరీక్షలు

### గర్భవతులకు పౌష్టికాహారం అందజేసిన ఆలయ ధర్మకర్తల మండల చైర్మన్.



ప్రజాభూమి,లేపాక్షి

మండల కేంద్రమైన లేపాక్షిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి వెంకట చిరంజీవి ఆధ్వర్యంలో గర్భవతులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భవతులకు వైద్యాధికారి పలు సూచనలు సలహాలను అందజేశారు. గర్భవతులు శారీరక,మానసిక ఒత్తిళ్లకు గురికారాదన్నారు. పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. క్రమం తప్పక టీకాలను వేయించుకోవాలని సూచించారు. అనంతరం లేపాక్షి వీరభద్రాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందన్ ఆధ్వర్యంలో 65 మంది గర్భవతులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లేపాక్షి ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేశానన్నారు. పర్యాటకుల పెంపుకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. తన జీవితకాలం లేపాక్షి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షల నిమిత్తం వచ్చే గర్భవతులకు పౌష్టికాహారాన్ని అందజేస్తానన్నారు. కార్యక్రమంలో ఎం పి హెచ్ ఈ ఓ సుబ్రహ్మణ్యం, సి హెచ్ ఓ సీతాలక్ష్మి, పీహెచ్ఎన్ భాగ్యమ్మ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి దేవాలయంలో విశేష పూజలు

### -ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణ పరిధిలోని ముద్దిరెడ్డిపల్లి అయ్యప్ప స్వామి దేవాలయంలో శుక్రవారం విశేష పూజలు ఘనంగా జరిగాయి. అయ్యప్ప స్వామి జన్మదినాన్ని పురస్కరించుకొని దేవాల యంలో ఉదయం నుండే ప్రత్యేక పూజాది కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అయ్యప్ప స్వామి మూల విరాట్ విగ్రహాన్ని వివిధ రకాల పుష్పాలు, ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా జరిగిన విశేష పూజల్లో మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు సురేంద్ర, వీరయ్య, శ్రీనివాసరావు బాలాజీ లు పాల్గొని పూజలు జరిపించారు. అనంతరం వారు మాట్లాడుతూ, అయ్యప్ప స్వామి కరుణా కటాక్షం, చల్లని దీవెనలు హిందూ పురం ప్రజలపై ఉండాలని, అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పల్లా లక్ష్మీ కుమార్, ఆలయ కమిటీ అధ్యక్షులు పురిడి మంజునాథ్, ఆలయ గురుస్వామి సుబ్బరాయుడు, టిడిపి నాయకులు డిజె. ఆదినారాయణ, ఎమ్. మారుతి, డి.హరీష్ కుమార్, చంద్ర, నాగేంద్ర, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి రథోత్సవం

### -గగుర్పాటు కల్పించే విన్యాసాలతో మొక్కుబడులు

### -భక్తి విశ్వాసాలను చాటుకున్న తమిళ భక్తులు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రపంచ వ్యాప్తంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో మండుటెండను సైతం లెక్కచేయకుండా తమిళ భక్తులు భక్తి విశ్వాసాలు చాటుకున్నారు. ఒళ్ళు గగుర్పాటు కల్పించే విన్యాసాలతో తమ మొక్కుబడులను తీర్చుకున్నారు. హోలీ పండుగను పురస్కరించుకుని 70 సంవత్సరాల క్రితం పట్టణంలో స్థిరపడ్డ తమిళ భక్తులు శుక్రవారం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి రథోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. తమిళుల ఆచారం ప్రకారం



పంగుణి నక్షత్రంలో వచ్చే పౌర్ణమి నాడు ఆడ, మగ అన్న తారతమ్యం లేకుండా కోరిన కోరికలు తీరాలని విభిన్న రకాల విన్యాసాలతో తమ మొక్కుబడులు తీర్చుకోవడం ఆనవాయితీ. పట్టణంలో ని ఇందిరానగర్, ఫళని నగర్ ప్రాంతాలలో స్థిరపడిన తమిళ భక్తులు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, రథోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.భక్తులు ఇనుప చువ్వలను తమ దవడ గుండా గుచ్చుకోవడం, విపులకు కొక్కెలను ఏర్పాటు చేసుకొని రథాన్ని లాగడం, వాహనానికి ప్రత్యేకంగా ఇనుప దూలాలను ఏర్పాటు చేసుకొని వేలాడుతూ తదితర ఎన్నో ఒళ్లు గగు ర్పాటు కల్పించే విన్యాసాలతో దేవాలయం నుండి పట్టణ వీధుల గుండా రథోత్సవం నిర్వహించారు. మూడు సంవత్సరాల చిన్నారులు సైతం శరీర భాగాలకు శూలాలను గుచ్చించుకొని బ్రహ్మ రథాన్ని లాగడాన్ని చూసిన స్థానికులు ఒక్కసారిగా తమిళ భక్తి పట్ల ఆశ్చర్య చకితులయ్యారు. ఈ సందర్భంగా పట్టణ పుర వీధుల్లో హరోం హర అంటూ మారుమ్రోగింది. దీర్ఘకాలిక వ్యాధులు, సంతానం లేని దంపతులు కోరిన కోరికలు తీర్చా లని సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని ప్రతియేటా ఇలా మొక్కుబడులు చెల్లిస్తున్నట్లు తమిళ భక్తులు ఆనంద పరవశంతో తెలిపారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామి పై తమకు ఉన్న భక్తి నమ్మకం అన్నారు.

### ప్రత్యేక పూజలు చేసిన టిడిపి, వైసిపి, జనసేన నాయకులు

పట్టణంలోని స్థానిక బెంగళూరు రోడ్డులో వెలసివున్న తమిళుల ఆరాధ్య దైవం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి రథోత్సవానికి మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్, టిడిపి నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా వైసిపి నాయకులు వేణురెడ్డితో పాటు నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరితో పాటు జనసేన నాయకులు ఆకుల ఉమేష్ తో నాయకులు పాల్గోని పూజలు నిర్వహించారు. ఇదే సందర్భంగా జనసేన మండల అధ్యక్షులు చక్రవర్తి ఆలయ అభివృద్ధి కోసం రూ.10వేలు ఆర్థి క సహాయం అందించారు. ఆలయ కమిటీ వారు పాల్గొన్న నాయకులకు ఘనంగా సన్మానించారు.

## "ఇంజనీరింగ్" సెమిస్టర్ ఫీజు చెల్లింపుల గడువును పొడిగించాలి

### జేఎన్టీయూ రిజిస్ట్రార్ క్రిష్ణయ్యను కోరిన వైయస్సార్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్

ప్రజాభూమి, అనంతపురము

జిల్లా వ్యాప్తంగా జేఎన్టీయూ పరిధిలో ఉన్నటువంటి కొన్ని ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలు ప్రభుత్వం వద్ద పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల కోసం వేధింపులకు పాల్పడుతున్నాయని, ఫీజు చెల్లింపు కాలపరిమితిని పెంచాలని అనంతపురం జేఎన్టీయూ రిజిస్ట్రార్ కృష్ణయ్యను వైయస్సార్ విద్యార్థి విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్ కోరారు.ఈ మేరకు శుక్రవారం విద్యార్థి సంఘం నాయకులతో కలిసి రిజిస్ట్రార్ కు వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లా డుతూ, పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్లను కూటమి ప్రభుత్వం చల్లించలేదన్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ అసెంబ్లీ వేదికగా మాట్లాడుతూ, పెండింగ్ లో పెట్టిన బకాయిలను, ఈ విద్యా సంవత్సరంలోని బకాయిలను పూర్తిగా కళాశాలల



ఖాతాల్లోకి వేస్తామని ప్రకటించారని, కానీ, నేటికీ ఇంకా జమ చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫీజుల కోసం విద్యార్థులపై వేధింపులకు పాల్పడితే కళాశాలల గుర్తింపును రద్దు చేస్తామని హెచ్చరించిన మంత్రి నారా లోకేష్ మాటలు.. వొట్టి మాటలకే పరిమితమ య్యాయని విమర్శిం చారు. ప్రస్తుత పరీక్షల సమయంలో ఫీజుల బకాయిలు చెల్లిస్తే కానీ పరీక్ష ఫీజు కట్టించు కోవడానికి అనుమతిం చబోమని కళాశాలలు వేధిస్తూ ఉన్నాయని, ఒకవేళ ఫీజు చెల్లించలేని వారిపై ఫైన్ వేస్తామని చెబుతూ, హాల్ టికెట్లు ఇచ్చేది లేదని విద్యార్థులను మానసిక క్షోభకు గురిచేస్తున్నా యని ఆవేదన వ్యక్తం చేశారు.అనంతపురం జేఎన్ టీయూ వైస్ ఛాన్సర్, రిజిస్ట్రార్ లు తక్షణమే స్పందించి ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలతో సంబంధం లేకుండా సెమిస్టర్ పరీక్షలకు అనుమతించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కరువు జిల్లాలో విద్యార్థుల అభివృద్ధి జరగడం లేదని, విద్యా వ్యవస్థ నాశనం అవుతోందని, సంపద సృష్టి అంటే విద్యార్థుల పై నిర్ధాక్షిణ్యంగా ఫైన్ విధించడమా అని అయన కూటమి ప్రభుత్వ తీరును నిలదీశారు. ఫీజు చెల్లింపు తేదీని పొడిగించాలని, పరీక్ష ఫీజులని ఫీజు రియంబర్స్మెంట్ తో సంబంధం లేకుండా కట్టించుకోవాలని వైయస్సార్ విద్యార్థి విభాగం తరపున కూటమి ప్రభుత్వానికి డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ విద్యార్థి విభాగం నగర అధ్యక్షుడు కైలాష్, వెంకట్, శేఖర్, వంశీ నాయుడు, నరేందర్ రెడ్డి, సాకే మురళి, గంగ శివుడు, సూర్య, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారుకు సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ చేసిన ఎంపీ అంబికా

ప్రజాభూమి, అనంతపురము

ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కును కూటమి ప్రభుత్వ అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ లబ్ధిదారుకు పంపిణీ చేశారు. శుక్రవారం నగరంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో గుమ్మగట్ట మండలం తాళ్లకేర గ్రామంకు చెందిన పి.సరస్వతికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైద్య సహాయం కింద రూ.81,000 ఆర్థిక సాయంగా చెక్కులు ఎంపీ అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, పేద ప్రజలకు వైద్య ఖర్చులను ఆర్థిక సహాయం చేయడంఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా



చంద్రబాబు నాయుడు గొప్పతనమని అన్నారు.తమకు ఆర్థికంగా ఆదుకున్నటువంటి ముఖ్య మంత్రికి, అలాగే, పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణకు లబ్ధిదారు సరస్వతి, ఆమె కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు.

## మహాత్మా పూలే ఆశయాలను కొనసాగించాలి: మంత్రి పయ్యావుల కేశవ్

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము

మహాత్మా జ్యోతిబా పూలే ఆశయాలను కొనసాగించాలని రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పిలుపునిచ్చారు. మహాత్మా జ్యోతిబా పూలే గారి 199వ జయంతి వేడుకల సందర్భంగా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శు క్రవారం అనంతపురం నగరంలోని జిల్లా పరిషత్ ఆవరణలో ఉన్న మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి మంత్రి పయ్యావుల కేశవ్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ. మడకశిర ఎమ్మెల్యే, టిటిడి సభ్యులు ఎంఎస్.రాజు, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్



వాసంతి సాహిత్య, తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పూలే చిత్రపటానికి కూడా పూలమాలలు వేసి మంత్రి, ఎంపీ, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ, నేడు మహాత్మా జ్యోతిబా పూలే జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరుపుతోందన్నారు. మహారాష్ట్రలో జన్మించినా దేశానికే ఒక ఆదర్శంగా నిలిచినటువంటి వ్యక్తి జ్యోతిబా పూలే నన్నారు. సమాజంలో అట్టడుగు వర్గాలు, బలహీన, వెనుకబడిన వర్గాలు, నిమ్న జాతుల ఉద్ధరణ కోసం పనిచేసిన వ్యక్తి అని మంత్రి కొనియాడారు. అసామాన్యుడిగా జన్మించినా సామాజిక విప్లవానికి నాంది పలికినటువంటి వ్యక్తి అన్నారు. సమాజంలో వెనుక బడినటువంటి కులాల, మతాల, సామాజిక వర్గాల అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవనాయుడు, జిల్లా పరిషత్ సీఈవో రామచంద్ర రెడ్డి, బీసీ వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, డిటిడబ్ల్యువో రామాంజనేయులు, బిసి కార్పొరేషన్ డిడి సుబ్రమణ్యం, ప్రజా ప్రతినిధులు, వెనుకబడిన తరగతుల నాయకులు, కుల సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల జీవనజ్యోతి మహాత్మా పూలే: ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

### పూలే బాటలో అందరం పయనించాలి : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ.

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము



సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని ధారపోసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని శ్లాగిస్తూ, వారి అడుగుజాడలే స్ఫూర్తిగా మనందరం పయనించాలని అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ లో మహాత్మా జ్యోతిబా పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ మహనీయుని చిత్రపటానికి ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ., డిఆర్ఓ ఏ.మలోల అధికారులు, వివిధ బిసి సంఘ నాయకులు, ప్రతినిధులు జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాల వేసి, పుష్పాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. మహిళలు చదువుకుంటే వారి కుటుంబము బాగుంటుందని, సమాజం, దేశం బాగుంటుందని, అప్పటిలోనే స్త్రీ విద్య అవసరాన్ని గుర్తించి మహిళల కోసం ఓ ప్రత్యేక పాఠశాలలను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. వారి శ్రీమతి అయిన సావిత్రిబాయి పూలేకు విద్య నేర్పించి, వారిని ఆ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా చేసిన మహనీయుడని కొనియాడారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మహాత్మా జ్యోతిబా పూలే జయంతిని అధికారికంగా జరుపుకోవాలని ఆదేశించారని, ఈ సందర్భంగా పూలే చూపిన ఆదర్శ మార్గంలో మనమందరము నడవాలన్నారు. ఆయన జయంతిని పురస్కరించుకొని ఈ రోజున (శుక్రవారం) రాష్ట్ర ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరంలో అనంతపురం జిల్లాలో స్వయం ఉపాధి పథకం ద్వారా అర్హులైన 477 మంది లబ్ధిదారులకు రూ. 11.61 కోట్ల మెగా చెక్ ను అందించే కార్యక్రమాలను చేపడుతున్నదన్నారు. అనంతపురం జిల్లాకు మంచి చేయాలనే ఉద్దేశంతో ఎంపీ కృషి చేస్తున్నారన్నారు. వాల్మీకి వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకె ఈశ్వరయ్య, నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మంగళ ఆదినారాయణ, రజిక వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, వివిధ బీసీ సంఘాల నాయకులు, ప్రతినిధులు పూలే ఆశయాలను, ఆదర్శాలను వివరించారు. ఈ సందర్భంగా యోగ ,వివిధ సాంస్కృతిక నృత్య ప్రదర్శనలను చేసిన విద్యార్థినీలకు ఎంపీ, జిల్లా కలెక్టర్ లు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తిప్పేనాయక్, రామ్మోహన్, సోషల్ వెల్ఫేర్ జెడి రాధిక, జిల్లా పరిషత్ సీఈవో రామచంద్ర రెడ్డి, బీసీ వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, డిటిడబ్ల్యువో రామాంజనేయులు, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ రామసుబ్బారెడ్డి, బిసి కార్పొరేషన్ డిడి సుబ్రమణ్యం వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, వివిధ బీసీ సంఘాల నాయకులు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో ఇంటర్ తరగతులు-అధిక ఉష్ణోగ్రతలతో హాజరుకాని విద్యార్థులు

### -ప్రభుత్వంపై మండిపడుతున్న విద్యార్థి సంఘాలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఎండలు మండిపోతున్నాయి. 38 నుంచి 40 డిగ్రీల వరకు గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రానున్న రోజుల్లో భానుడు మరింత తీవ్ర రూపం దాల్చి ప్రభాపం చూపే అవకాశం కనిపిస్తోంది. దీంతో ఎండలకు పలు జాగ్రత్తలు అవసరమని వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన చర్యలపై వైద్యులు సూచనలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏటా విద్యార్థులకు ఒంటిపూట బడులు, తర్వాత వేసవి సెలవులు ఇస్తారు. అయితే అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఈ ఏడాది నుంచి ఇంటర్ విద్యారంగంలో సంస్కరణలను తీసుకొచ్చింది. ఎవరితోనూ చర్చించకుండానే అకాడమిక్ క్యాలెండర్ రూపొందించి మండు వేసవిలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఈ నెల 1 నుంచి తరగతులను ప్రారంభించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు, కార్పోరేట్ 310 కళాశాలలు దాకా ఉన్నాయి. ఇందులో దాదాపు 1,27,000 నుండి ఇంటర్ రెండో సంవత్సరం విద్యార్థులు చదువుతున్నారు. శ్రీ సత్య సాయిజిల్లాలో ప్రభుత్వ, కేజీబీవీ, మోడల్ కళాశాలలు 70, ప్రైవేటు కళాశాలు 42 మొత్తం 112 జూనియర్ కళాశాలలు ఉన్నాయి. ఇందులో 13,083 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. వీరిలో ఇప్పుడు రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం ఈ నెల 1 నుంచి తరగతులు ప్రారంభించింది. పాఠ్యపుస్తకాలను కూడా పంపిణీ చేస్తోంది మండుతున్న ఎండలకు ఇంటర్ తరగతులకు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు నామమాత్రంగానే హాజరవుతున్నారు. ప్రారంభం నుంచే విద్యార్థులు అరకొరగా మాత్రమే వస్తున్నారు. పట్టణంలో ఉన్న ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు 333 మంది ఉన్నారు. ఇందులో సగం మంది సైతం తరగతులకు హాజరు కావడం లేదు. ఇక ప్రైవేట్ కళాశాలల్లో సైతం అరకొరగానే హాజరు సైతం ఉంది. అయితే నారాయణ లాంటి కార్పోరేట్ కళాశాలలో మాత్రం 50 శాతం మంది విద్యార్థులు హాజరవుతున్నారు. విద్యా రంగంలో సంస్కరణల పేరుతో కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయాలతో విద్యార్థులకు సమస్యలు తప్పడం లేదు. ఏటా వార్షిక పరీక్షలు రాసిన విద్యార్థులు వేసవి సెలవులకు ఇస్తారు.

### కార్పోరేట్ కు సర్కార్ వత్తాసు...!

రాష్ట్ర ప్రభుత్వం కార్పోరేట్ కళాశాలకు అనుకూలంగా ఈ నెల 1 నుంచి ఇంటర్మీడియట్ తరగతులను ప్రారంభించారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కాక కార్పోరేట్ కాలేజీలకు అనుకూలంగా ప్రతి సంవత్సరం సమ్మర్ పేరు చెప్పి నిర్వహించుకునేదానికి ప్రభుత్వమే ముందుండి జిఓలు ఇవ్వడంపై తల్లిదండ్రుల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతోంది. పదో తరగతి విద్యార్థులకు ఏప్రిల్ ఒకటో తేదీన పరీక్షలు పూర్తికాగా ఇంకా ఫలితాలు రాకుండానే 7 నుంచి అడ్మిషన్ ప్రక్రియ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం విడ్డూరంగా ఉందని విద్యార్థి సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేట్, కార్పోరేట్ కళాశాలల్లో అడ్మిషన్లు చేసుకోవడానికి ప్రభుత్వమే అవకాశం ఇచ్చినట్టుగా ఉందని ఆరోపిస్తున్నారు.

### ప్రభుత్వ తీరు సక్రమంగా లేదు

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు



రాష్టంలో అధికారంతో ఉన్న కూటమి ప్రభుత్వం కార్పోరేట్ విద్యాసంస్థలకు ఏజెంట్ గా వ్యవహరి స్తోంది. అందుకోసమే ఎవరిని సంప్రదించ కుండగా ఇంటర్ విద్యా వ్యవస్థలో మార్పులను తీసుకురావడం తో పాటు నారాయణ విద్యాస్థల్లో పని చేసే వారిని ఇంటర్ బోర్డు సలహాదారులుగా తీసుకున్నారు. కేవలం కార్పోరేట్ విద్యాసంస్థలు ముందస్తు తరగతులు నిర్వహించుకోవడానికి, ముందస్తు అడ్మిషన్ లు చేసుకోవడానికి ఇంటర్ విద్యలో మార్పులను తీసుకొచ్చారని మండిపడ్డారు.

## నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

ప్రజాభూమి ,వేముల

వేముల మండలంలోని కొత్తపల్లి 33 కె.వి ,సబ్ స్టేషన్ నందు మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు సబ్ స్టేషన్ పరిధిలోని అన్ని ఫీల్డర్స్ విద్యుత్ సరఫరా నిలిపివేయబడును అని మండలం ఏఈ, శ్రీనివాసులు తెలిపారు , గ్రామ ప్రజలు ఆయా రైతులు సహకరించవలసిందిగా కోరుచున్నాము

## కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ప్రవేశాలకోసం దరఖాస్తులు ప్రారంభం

ప్రజాభూమి, వేముల




స్థానిక వేముల మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులు చేరేందుకు దరఖాస్తులు ప్రారంభం అయ్యాయని ,ప్రిన్సిపల్ శారద తెలిపారు, ఆమె మాట్లాడుతూ ఈ సంవత్సరము ,6 తరగతి నుండి7 .8 .9 .10.11.12 తరగతులలో చేర్చుకునేందుకు మిగిలి ఉన్న సీట్లను భర్తీ కోసం విద్యార్థులను పేద విద్యార్థులను ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులను ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని అలాగే ప్రైవేట్ పాఠశాలలు ప్రైవేట్ కాలేజీలకు దీటుగా అన్ని సౌకర్యాలు ఉన్నాయని ప్రిన్సిపాల్ శారద తెలిపారు.

## ఒంటిమిట్టలో శ్రీ సీతారామ లక్ష్మణులకు స్వర్ణ కిరీటాలు

ప్రజా భూమి ఒంటిమిట్ట:



ఒంటిమిట్టలోని శ్రీ కోదండ రామాలయానికి సుమారు రూ.6.60 కోట్ల విలువైన మూడు వజ్రాలు పొదిగిన స్వర్ణ కిరీటాలను, పెన్నా సిమెంట్స్ అధినేత శ్రీ ప్రతాప్ రెడ్డి మరియు వారి కుటుంబ సభ్యులతో కూడి శుక్రవారం నాడు విరాళంగా అందించారు.దాదాపు 7 కేజీల బంగారంతో తయారు చేసిన ఈ స్వర్ణ కిరీటాలను ఆలయంలో టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు, ఈవో శ్యామలరావులకు దాత అందించారు.అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి, ఈ కిరీటాలను శ్రీ సీతారామ లక్ష్మణుల మూలమూర్తులకు అలంకరించారు.

## లీలావతి వృద్ధాశ్రమానికి ఎస్ఎంఎస్ కంపెనీ నిత్యావసర వస్తువులు వితరణ

ప్రజాభూమి, పులివెందుల(లింగాల )




లింగాల మండలం ఇప్పట్ల గ్రామ సమీపంలోని లీలావతి చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమానికి తుమ్మల పల్లె యురేనియం కార్పొరేషన్ ఎస్ఎంఎస్ కంపెనీ తరపున సీవీవో ఖలీల్ సౌదాగర్ , డి జి ఎం హెచ్ ఆర్ ఆకుల సురేష్ బాబు లు లీలావతి వృద్ధుల ఆశ్రమానికి కావలసిన ముడిసరుకులు, ఆహార ధాన్యాలు, మంచాలు, బీరువాలు, నిత్యావసర వస్తువులు మొదలగు వాటిని సుమారు లక్ష రూపాయలు విలువ చేసే సామాగ్రిని శుక్రవారం ఆశ్రమానికిఅందజేశారు. ఈ సందర్భంగా ఖలీల్ సౌదాగర్ మాట్లాడుతూ ఎస్ఎంఎస్ కంపెనీ పేదలకు సాయం చేయడానికి ముందుంటుందన్నా రు. ఈ సందర్భంగా ఆశ్రమ యజమాని కిరణ్ కుమార్ రెడ్డి, కేర్ టేకర్ రసూల్ ఎస్ఎంఎస్ కంపెనీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

## భ్రూణ హత్యలు - చట్ట రీత్యా నేరం

ప్రజా భూమి తొండూరు



తొండూరు మండలం లోని ఇనగలూరు గ్రామం 2వ అంగన్వాడీ కేంద్రం లో లింగ వివక్షత నిర్మూలన చట్టం పై అవగాహన కార్యక్రమం జరిగినది . ఈ కార్యక్రమము నకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి హెల్త్ ఎడ్యు కేటర్ మల్లయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడ,మగ మధ్య లింగ వివక్షత సమాజ శ్రేయస్సు కు మంచిది కాదని ,ఆడ పిల్లల పై లింగ వివక్షత దుర్మార్గమని,స్కానింగ్ ద్వారా ఆడ పిల్ల అని తెలుసుకొని భ్రూణ హత్యలకు పాల్పడటం "గర్భస్థ పూర్వ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల ప్రక్రియ నిషేధ చట్టం 1994 ప్రకారము నేరమని తెలిపారు. ఆడ అయిన మగ అయిన ఇద్దరు సమానమనే విషయాన్ని దంపతులు ,సమాజం గుర్తించి సమాన విద్య, సమాన అవకాశాలు కల్పిస్తే ఆడ పిల్లలు కూడా మగ పిల్లల లాగ వృద్ధి చెందుతారని తెలిపారు. అక్రమ భ్రూణ హత్యలు ప్రోత్సహించిన వారికి, చేయించుకున్న వారికి ,చేసిన వారికి 3 సంవత్సరాల జైలు శిక్ష ,10 వేల రూపాయల జరిమానా విధించ బడును . అదే రెండ సారి చేసిన యెడల 5 సంవత్సరాల జైలు శిక్ష,50 వేల రూపాయల జరిమానా విడించబడును. గర్భస్రావం చేసి వైద్యుడి వైద్య పట్టా పూర్తిగా రద్దు చేయబడును.

## స్ఫూర్తి ప్రధాత జ్యోతిరావు పూలే

### -ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల:




బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికోసం మరియు మహిళల విద్యకోసం జీవితాన్నే ధారపోసిన స్ఫూర్తి ప్రధాత మహాత్మ జ్యోతిరావు పూలే అని ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి పేర్కొన్నారు.

జ్యోతీరావు పూలే 198వ జయంతి సంధర్భంగా పోరుమామిళ్లలోని ఎస్టీయు భవన్ నందు రీజనల్ కన్వీనర్ వి.వి.క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పూలే జయంతి కార్యక్రమంలో ఎస్టీయు నాయకులు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తదనంతరం జరిగిన సమావేశంలో రమణారెడ్డి మాట్లాడుతూ, స్వాతంత్ర్య ఉద్యమంతో పాటు నిమ్నవర్గాల అభ్యున్నతి కోసం పరితపించిన వ్యక్తిగా,గొప్ప సంఘ సంస్కర్తగా పూలే చరిత్రలో నిలిచిపోయారన్నారు. అంటరానితనం నిర్మూలనతోనే సమసమాజ స్థాపన జరిగి దేశాభివృద్ధి జరుగుతుందని ఆదిశగా పోరాటాం చేసిన వ్యక్తి అన్నారు. మహిళల విద్యాభివృద్ధితోనే సమాజం అభివృద్ధి చెందుతుందని నమ్మి,వారి హక్కులకోసం పోరాడిన వ్యక్తి పూలే అన్నారు.అణగారిన వర్గాల జీవితాల్లో అఖండ అక్షర జ్యోతులు వెలిగించి సమాజాన్ని చైతన్య పరిచిన మహనీయుడు పూలే అన్నారు.తన జీవిత భాగస్వామి సావిత్రీభాయిపూలేను చదువులతల్లిగా మార్చి, పాఠశాలలను స్థాపించి,తద్వారా ఎందరో మహిళలను విద్యావంతులుగా మార్చిన గొప్పదార్శనికుడని కొనియాడారు. జీవితాన్ని,కుటుంబాన్ని సమాజం కోసం ధారపోసిన త్యాగధనుడు అయిన పూలేను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపియస్ రాష్ట్రకమిటీ కన్వీనర్ యు.సుబ్రమణ్యం, మండలప్రధానబాధ్యులు పుల్లయ్య,జయరామిరెడ్డి,భాష,సీనియర్ నాయకులు బి.సుబ్బారెడ్డి, కస్తూరి శ్రీనివాసులు,మూల రామక్రిష్ణారెడ్డి,వెంకటసుబ్బయ్య,రఘురామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శివధనుర్భంగాలంకారంలో శ్రీరామచంద్రమూర్తి రాజసం

ప్రజా భూమి ఒంటిమిట్ట:





ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం 7.30 గంటలకు శివధనుర్భంగాలంకారంలో శ్రీ కోదండ రాములవారి రాజసం భక్తులకు కనువిందు చేసింది.కేరళ డ్రమ్స్, భక్తజన బృందాల చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించు కున్నారు. స్వయంవరం సమయంలో శ్రీరాముడు శివుని విల్లును విరిచి సీతమ్మవారిని వివాహమాడే ఘట్టాన్ని గుర్తుచేసేది శివధనుర్భంగాలంకారం. సీతారాముల కల్యాణం రోజున ఉదయం ఈ అలంకారంలో స్వామివారు భక్తులను కటాక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈఓ శ్రీ నటేష్ బాబు, సూపరింటెండెంట్ శ్రీ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతి రావు పూలే గొప్ప సంఘ సంస్కర్త - డాక్టర్ ఎన్. తులసి రెడ్డి

పజాభూమి, వేంపల్లె



మహాత్మ జ్యోతి రావు పూలే గొప్ప సంఘ సంస్కర్త, సామాజిక విప్లవ కారుడని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి శ్లాఘించారు.శుక్రవారం వేంపల్లి లో కాంగ్రెస్ నాయకులు పూలే 198 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ 175 సంవత్సరాల క్రితం సమాజం లో అంటరానితనం, అస్పృశ్యత ఎక్కువగా వున్న రోజుల్లోనే వాటి నిర్మూలన కోసం పూలే నిర్విరామ కృషి చేశారన్నారు. స్త్రీలకు, అణగారిన వర్గాల వారికి చదువు ఎందుకు అనే రోజుల్లోనే స్త్రీ విద్యా వ్యాప్తికి, అణగారిన వర్గాలవారు అభ్యున్నతి కోసం పూలే కృషి చేశారు. పూలే జీవిత చరిత్ర ప్రతి ఒక్కరికీ ఆదర్శం, అనుసరణీయం, మార్గదర్శకం, స్ఫూర్తిదాయకం అని తులసి రెడ్డి కొనియాడారు.ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త ధ్రువకుమార్ రెడ్డి, వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు రామకృష్ణ, వేముల మండల శాఖ అధ్యక్షుడు వెంకటేష్, చక్రాయ పేట మండల శాఖ అధ్యక్షుడు రామాంజనేయ రెడ్డి, పెండ్లి మర్రి మండల శాఖ అధ్యక్షుడు మహబూబ్ బాషా, సుబ్రమణ్యం, అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న, బద్రి, నాగరాజు, లక్ష్మి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే

### నివాళులు అర్పించిన వైసిపి నాయకులు

ప్రజాభూమి, పులివెందుల



మహాత్మా జ్యోతి రావ్ పూలే 198 వ జయంతి సందర్భంగా పట్టణంలోని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి క్యాంపు కార్యాలయం లో శుక్రవారం మహాత్మా జ్యోతి రావ్ పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జ్యోతిరావు పూలే చిత్రపటానికి పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, మాజీ చైర్మన్ రసూల్, మాజీ డైరెక్టర్ అంబకపల్లి నారాయ ణస్వామి లు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూబడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి విశేష కృషిచేసిన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి ఘన నివా ళులు అర్పించడం జరిగిందన్నారు. అంటరాని తనం, కుల వివక్ష నిర్మూలన కోసం పూలే అలుపె రుగని పోరాటం చేశారన్నారు. స్త్రీ విద్య కోసం పోరాడిన గొప్ప సంస్కర్త జ్యోతిరావు పూలే అన్నా రు. సమసమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం ప్రతిఒక్కరికి స్ఫూర్తిదాయకం అన్నారు. పూలే ఆశయ సాధనకు పునరంకితం కావడమే మనం అర్పించే ఘన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కాంతమ్మ, కౌన్సిలర్ రాజేశ్వరి, ఖాదర్ భాష, కో ఆప్షన్ చంద్రమౌళి, జెసిఎస్ ఇంచార్జ్ చంద్రమౌళి,అంకాలమ్మ దేవస్థా నం చైర్మన్ బ్యాటరీ ప్రసాద్, టి భాష, సోపాల వీర, రాము, ,శ్రీరాములు, సంపత్, కనక, నర్సారెడ్డి, రమేష్, సూరి,మస్తాన్ వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## గొప్ప సామాజిక సంస్కర్త జ్యోతీ రావు పూలే

### - జనసేన పార్టీ నాయకులు దాసరి రవిశంకర్

ప్రజాభూమి, వేంపల్లె




గొప్ప సామాజిక సంస్కర్త జ్యోతీ రావు పూలే అని జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నాయకులు డా దాసరి రవిశంకర్ అన్నారు. శుక్రవారం జ్యోతీ రావు పూలే జయంతి సందర్భంగా పట్టణంలోని తన కార్యాలయం లో పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రవిశంకర్ మాట్లాడుతూ భరత మాత ముద్దు బిడ్డ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే అని కొనియాడారు. అంట రాని తనాన్ని రూపు మాపేందుకు కృషి చేసిన మహనీయుడని చెప్పారు. మహిళా విద్యాభివృద్ధికి మార్గదర్శిగా నిత్య స్ఫూర్తి ప్రదాత అని అన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వమే వర్ణ వివక్ష కు ఎదురొడ్డి పోరాడిన ధైర్య శాలి వెనుక బడిన కులాలకు అండగా నిలిచి వారిలో చైతన్యం నింపిన సంస్కర్త పూలే జయంతి సందర్భంగా ఆ మహాశయుని స్మృతికి నివాళి అర్పించడం ఎంతో గర్వంగా ఉందని దాసరి రవిశంకర్ తెలిపారు. ఈ కార్యక్రమం చెన్నక్రిష్ణా రెడ్డి, వెంకట రమణ, నారాయణ, లక్ష్మీ నారాయణ రెడ్డి, రమేష్ రెడ్డి, ఆది, మాజీ జడ్పిటిసి జయచంద్ర, గంగులయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా పులివెందుల జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల వార్షికోత్సవం

ప్రజాభూమి, పులివెందుల



కళాశాల వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా జేఎన్టీయూ అనంతపురం వైస్ చాన్సిలర్ ఆచార్య హెచ్.సుదర్శన రావు హాజరయ్యారు.మొదటగా శ్రీ మహాత్మ జ్యోతిరావు పూలే జన్మదిన సందర్భంగా పూలమాలవేసి నివాళు లర్పించారు.దీప ప్రజ్వలన తో కళాశాల వార్షికోత్సవం ప్రారంభమైంది. ముఖ్య అతిథి హెచ్. సుదర్శన రావు స్వీయ అభ్యసన అవగాహన, నైపుణ్యాభివృద్ధి గోల్ సెట్టింగ్, అకడమిక్ క్రెడిట్ డిపాజిట్ స్కీం, మల్టీ డిసిప్లినరీ, ఇంటర్ డిసిప్లినరీ,సాంకేతికత, వ్యాల్యూ ఆడెడ్ కోర్సులపై సవివరంగా అవగాహన కల్పించారు. విద్యార్థులు ఉద్యోగం సంపాదించడమే గాక ఉద్యోగ అవకాశాలు కల్పించే స్థాయికి చేరుకోవాల ని విద్యార్థులు సబ్జెక్టు విషయాల మీదనే కాక సాంకేతిక నైపుణ్యత,విలువలు, విద్యా సృజనాత్మ కతతో కళాశాల యూనివర్సిటీని రాష్ట్ర, దేశ స్థాయిలో, వివిధ రంగాలలో నైపుణ్యాభివృద్ధిని సంపాదించి కళాశాలను అగ్రస్థానం లో ఉంచాలని వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య డి.విష్ణువర్ధన్ కళాశాల వార్షిక అభివృద్ధి, విద్యా రంగాలలో సాధించిన ప్రగతిని వివరించారు. వైస్ ప్రిన్సిపల్ ఆచార్య కే. శేషమహేశ్వరమ్మ నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 2020లో విద్యా ఆవశ్యకతను తద్వారా సాధించదగిన ప్రగతిని వివరించారు. స్పోర్ట్స్ ఇంచార్జ్ డాక్టర్ ఏ. దామోదర్ రెడ్డి విద్యా ర్థులు క్రీడా రంగాలలో సాధించిన ప్రగతిని వివరిం చారు .కళాశాల అకాడమిక్ మెరిట్ అవార్డులను, క్రీడా అవార్డులను విజేతలకు బహుకరించారు. కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేత్ర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహినీయుడు జ్యోతిరావు పూలే

ప్రజాభూమి పులివెందుల (సింహాద్రిపురం)




పట్టణంలోని గాంధీ సర్కిల్ కూడలిలో జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా పూలే విగ్రహానికి కోలా ప్రసాద ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసాడు అన్నారు. పూలే అతని భార్య సావిత్రిబాయి పూలే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులని ఆయన అభిప్రాయపడ్డారు.అతను మహిళలకు, తక్కువ కుల ప్రజలకు విద్యను అందించే ప్రయత్నాలకు ప్రసిద్ధి చెందాడని పూలే బాలికల కోసం మొట్ట మొదటి పాఠశాలను 1848లో పూణేలో ప్రారంభించి మహిళల ఎదుగుదలకు కృషి చేశారని ఆయన తెలియజేశారు. పూలే వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించాడని భారతదేశ బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన మొట్టమొదటి స్థానిక భారతీయులలో మహాత్మ జ్యోతిరావు సావిత్రిబాయి పూలే అని ఆయన అభిప్రాయపడ్డారు. వెనుకబడిన అణగారిన వర్గాల మహిళల కోసం పూలే చేసిన కృషి వెలకట్టలేనిదని యువతి యువకులు పూలే ఆశయ అడుగుజాడల్లో నడవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కమిటీ సభ్యులు, అశోక్, గంగయ్య, మనోహర్, మాణిక్యరావు, రవి, శ్యామ్, రాజేష్, విలియం, కోలా ప్రసాద్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలు

ప్రజాభూమి పులివెందుల టౌన్




పులివెందుల పట్టణం కోతి సమాధి సమీపంలో ఉన్న అయ్యప్ప ఆలయంలో అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలను భక్తిశ్రద్ధలతో భక్తులు శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో భాగంగా ఉదయం గురుస్వామి వెంకట్రామిరెడ్డి, ఆలయ ప్రధానార్చకులు సాయి , మధు స్వామి ల ఆధ్వర్యంలో ఉదయాస్తమానం స్వామివారికి పంచామృత అభిషేకం ,అనంతరం ప్రత్యేక దర్శనంలో అయ్యప్ప భక్తులకు దర్శనం ఇవ్వగా అయ్యప్ప శరణు ఘోషతో మారు మ్రోగగా అదే విధంగా హెూమాలతో పాటు సాయంకాల సమయాన భజన కార్యక్రమాలు కొనసాగాయి. ఈ కార్యక్రమానికి హాజరు అయిన భక్త జనానికి తీర్థ ప్రసాదాలతో పాటు అల్పాహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు విశ్వనాధ్ రెడ్డి,శివారెడ్డి భాస్కర్ ,అమర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి



## కమలా కాన్సెప్ట్ స్కూల్ నందు అట్టహాసంగా ప్రీ ప్రైమరీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ వేడుక

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం స్థానిక కమలా కాన్సెప్ట్ స్కూల్ మార్కాపురం నందు ప్రీ ప్రైమరీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కమలా విద్యా సంస్థల అకడమిక్ డైరెక్టర్ సింధుజ హాజరయ్యారు. పి.సిందుజ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలోవున్న పరిస్థితులను గమనించి నైపుణ్యాధారిత విద్య యొక్క ఆవశ్యకతను తెలుసుకొని ఈ తరం విద్యార్థులకు అవసరమైన విద్యను అందించాలని సూచించారు. కమలా కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపల్ ఎం. పెద్ద పుల్లయ్య మాట్లాడుతూజాతీయవిద్యావిధానంలో ఇది పునాది దశ అని ఈ దశలో ఆటల ఆధారిత విద్య మరియు కార్యకలాపాధారిత విద్య అవసరం అని సూచించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు మరియు విద్యార్థులు చాలా ఆసక్తిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అంతేకాకుండా తల్లిదండ్రులు ఉపాధ్యాయ బృందాలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## బీజేపీజి ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 198 వ జయంతి
### జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసిన బొంతల కృష్ణ

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం టౌన్, కరెంట్ ఆఫీస్ దగ్గర, ఆయన విగ్రహానికి,జనతా పార్టీ నాయకులు ,పూలమాలతో, పూలుతో పురస్కరించుకోవడం జరిగింది. మహిళలు ప్రతి ఉద్యోగాలలో ముందడుగు లో ఉన్నారంటే, ఆయన ఇచ్చిన,నీ నాదమే, ఆయన పుట్టింది మహా రాష్ట్రలో ఏప్రిల్ 11వ తేదీ 1827వ సంవత్సరం జన్మించడం జరిగింది. ఆయన ఒక బిజినెస్ మ్యాన్ , ఆయన ఆయన సతీమణి ఒక టీచరూ కూడా అడుగంటిన కులాలను ముందు నడిపించే ఆలోచనతో ముందుకు తెచ్చిన వ్యక్తి జ్యోతిబా గోవిందరావు పూలే ఇప్పుడు యువకులు ఆయన ఆశయాలతో ,ముందుకు నడవాలని భారతదేశాన్ని అగ్రరాజ్యంగా నిలబెట్టాలని చెప్పి ,భారతీయ జనతా పార్టీ నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ మెంబర్ శాసనాల సరోజినీజిల్లా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బొంతల కృష్ణ జిల్లా సెక్రెటరీమొర్రిబోఇన చిన్నయ్యజిల్లా మహిళా మోర్చా నాయకు రాలు మద్దెల లక్ష్మి దేవి మల్లికార్జున్, కామేశ్వరరావు, బైసాన్ని నాగేశ్వరరావు పాల్గొన్నారు

## మార్కాపురంవాసి అంబేద్కర్ జాతీయ ప్రతిభ పురస్కారానికి ఎంపిక

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణం కు చెందిన ప్రముఖ ఇంగ్లీష్ అధ్యాపకులు కె బెన్హర్ రవి కుమార్ తర్లు పాడు బిఎడ్ కళాశాలలో అధ్యాపకుడిగా పని చేస్తూ తమ సేవలను గుర్తించి అందుకుగాను ఆయనకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ ప్రతిభా పురస్కారం-2025.కు. ఎంపికయ్యనారు. సౌతెర్న్ ప్రైవేటు లెక్చరర్స్ టీచర్స్ ఆర్గనైజేషన్ ఎస్పిఎల్టిఓరి అందించనున్న ఈజాతీయపురస్కారాన్ని ఈనెల 13న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరం లో నిర్వహించే కార్యక్రమంలో అందుకోనున్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో స్కూల్ కాంప్లెక్స్ లలో స్పోకెన్ ఇంగ్లీష్, మెథడ్స్ ఆఫ్ ఇంగ్లీష్ వంటి అంశాలను బోధిస్తూ అందరి మన్ననలు పొందారు. సామాజిక కార్యక్రమాల్లో అన్నింటిలో ముందుండేవారు. అందుకుగాను రవికుమార్ సంస్థ చైర్మన్ నాగయ్య ఎంపిక చేయడం జరిగింది. పోలీస్ ట్రయినింగ్ కళాశా లో పోలీస్ఉన్నాతాధికారులు రవికుమార్ నిఅభినందించారు. బెన్హర్ రవికుమార్ ఈ అవార్డుకి ఎన్ని కావడంపై కాలేజీ యాజమాన్యం, కరస్పాండెంట్కి కృతజ్ఞతలు తెలియజేశారు.మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు,హర్షం వ్యక్తం చేశారు

## ఘనంగా మహాత్మ జ్యోతిబాపూలే 198 వ జయంతి

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం పట్టణంలో స్థానిక ప్రెస్ క్లబ్ లో జ్యోతిబాపూలే 198 వ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఆంధ్రప్రదేశ్ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్స్ జేఏసీచైర్మన్మా దాసు. రంగనాయకులు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు విశిష్ట అతిథులుగా అబ్బూరి అల్లూరయ్య లెక్చరర్, జనరల్ సెక్రెటరీ దేవలూటి. శంకర్ మాట్లాడుతూ అణగారిన కులాలకు మొదటి పాఠశాల పెట్టి ఆత్మగౌరవ పోరాటం చేసిన మన జాతిపిత మహాత్మా జ్యోతిరావు పూలే తన భర్త పై అగ్రవర్ణ సమాజం అత్యాయత్నం చేసినా వెనకడుగు వేయకుండా స్త్రీల కూడా చదువుకునే హక్కు ఉందని పోరాడి దేశంలోనే తొలి మహిళ ఉపాధ్యాయునిగా చరిత్ర కెక్కి మహాత్మా పూలే కీ తగిన భార్యగా జేజేలు అందుకున్న తల్లి సావిత్రిబాయి పూలే అని ఆయన అన్నారు అనంతరం డాక్టర్ రాహుల్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నా మొదటి గురువు జ్యోతిరావు పూలే అని రెండవ గురువు సావిత్రిబాయి పూలే అని మూడవ గురువు బౌద్ధుడని ఆయన ఈ సందర్భంగా అన్నారు. వ్యాసం బాలశంకరయ్య టి. పి. రిటైర్డ్ టీచర్ వెంకటేశ్వర్లు పేరూరి వెంకటేశ్వర్లుగాలం కాశయ్య, వెన్నం శ్రీను లెక్చరర్ మహేష్ గౌడ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా పూలే జయంతి వేడుకలు

ప్రజాభూమి జగ్గంపేట

జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట టౌన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహానికి ఈరోజు పూలే జయంతి సందర్భంగా జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ పూలమాలలు వేసి ఘన నివాళులులు అర్పించారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ బలహీన వర్గాల బాంధవుడు, సమ సమాజ స్థాపనకు గురిచేసిన కృషివలుడు, భవిష్యత్ తరాలకు స్ఫూర్తి ప్రదాత శ్రీ మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు, జ్యోతిరావు పూలే గారిని యువత స్ఫూర్తి గా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాదారపు వీరబాబు, రాజనాల శ్రీను, కురముళ్ల నాగేశ్వరావు, బాబురావు, కాయల మణికంఠ, గంధం శ్రీనివాస్, కొలమూరి బుజ్జి ఇతరులు పాల్గొన్నారు



## మంత్రిని కలిసిన గండి అంజన్న ఆలయ అసిస్టెంట్ కమీషనర్

ప్రజాభూమి, చక్రాయపేట

చక్రాయపేట మండలంలోని గండి క్షేత్రంలో శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ వెంకటసుబ్బయ్య, పట్టెం గురు ప్రసాద్ డిప్యూటీ కమిషనర్, ప్రధాన అర్చకులు కేసరి స్వామి, ఆలయ పాలక మండలి మాజీ ఛైర్మన్ వెంకటస్వామి శుక్రవారం బద్వేలులో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆలయ అర్చకులు ఆయనను దుశ్శాలువతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేసి వేద ఆశీర్వాదం చేశారు. ఆలయ పునఃనిర్మాణం కొరకు అదనంగా రూ.10 కోట్లు నిధులు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందించారన్నారు.



## ఒంటిమిట్ట శ్రీ కోదండరామునికి పట్టువస్త్రాలు సమర్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి







ప్రజా భూమి ఒంటిమిట్ట:

ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామాలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం శ్రీ సీతారాముల కల్యాణం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీ సమేతంగా ఆలయంలో స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు.ముందుగా ఆలయం వద్దకు చేరుకున్న ముఖ్యమంత్రి దంపతులకు టిటిడి చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్రీ జే. శ్యామలరావు, టిటిడి బోర్డు సభ్యులు, అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయంలో దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా సీఎంకి శేషవస్త్రం అందించి వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు, ఒంటిమిట్ట రాములవారి చిత్రపటం అందజేశారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతి పూలే రావు

ప్రజా భూమి ముద్దనూరు



బడుగు బలహీనవర్గాలకు దిశా నిర్దేశాలిస్తూ ముందుకు నడిపించిన వారిలో ఆశాజ్యోతి గా ఒకరైన మహాత్మ జ్యోతి పూలే రావు ను కూడా మనం ఎంతో గొప్పగా గుర్తు చేసుకోవాలని వైయస్సార్ పార్టీ మండల కన్వీనర్ శ్రీధర్ రెడ్డి అన్నారు. స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం మహాత్మా జ్యోతి పూలే రావు 198వ జయంతిని శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూబడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,సామాజిక అసమానతలను తొలగించిన క్రాంతిరేఖ,మహిళలకు విధ్యావకాశం కల్పించిన గొప్ప సంఘసంస్కర్త శ్రీ మహాత్మ జ్యోతిరావు అని ఆయన అన్నారు, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలోపార్టీ నాయకులు,కార్యకర్తలు..మాజీ ఉప సర్పంచ్ అగుడూరు రమేష్,గోపాల కృష్ణయ్య,చెన్నకేశవ రెడ్డి,బాలయ్య,సూర్యముని రెడ్డి,ప్రతాప్,కిరణ్ రెడ్డి,వెంకట్ ఆర్ట్స్, కార్యకర్తలు పాల్గొన్నారు..

## ఆర్జీ పల్లెలో దేవతా విగ్రహాల ప్రతిష్ట

ప్రజా భూమి ముద్దనూరు

మండల పరిధిలోని ఆర్జీ పల్లెలో భక్తాదులు, తిరుమల తిరుపతి దేవస్థా నం ఆర్థిక సహాయంతో నిర్మించిన గౌరీ శంకర స్వామి ఆలయంలో ఈ నెల 14న విగ్రహాల ప్రతిష్ట మహోత్సవం జరుగుతుందని కమిటీ సభ్యులు ఓ ప్రకటనలో తెలిపారు. 12వ తేదీ సోమవారం నుండి ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో మొదటి రోజు ఉదయం పది గంటల 30 నిమిషాలకు మహాగణపతి పూజా కార్యక్రమాలతో ప్రారంభమై సాయంత్రానికి మంగళహారతి, తీర్థ ప్రసాద వితరణతో ముగుస్తుందన్నారు. అలాగే 13వ తేదీన గ్రామోత్సవం లో భక్తాదులు భక్తితో కాయ, కర్పూరాలు స్వాములకు సమర్పిస్తారన్నారు, 14వ తేదీన కమిటీ ఆధ్వర్యంలో వృషభ రాజులకు బండలాగుడు పోటీలు నిర్వహిస్తామన్నారు. పోటీలో పాల్గొన్న ఎద్దులకు మొదటి బహుమతిగా 50,000. రెండవ బహుమతిగా 40 వేలు. మూడవ బహుమతిగా 30000. అలాగే పోటీలో పాల్గొన్న వృషభ రాజులకు పదవ ర్యాంక్ వరకు నగదు బహుమతిని తగ్గిస్తూ బహుమతులు ఇస్తున్నట్లు తెలిపారు.

## ఐతేపల్లిలో ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించినఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజాభూమి,చంద్రగిరి:





మండల పరిధిలోని ఐతే పల్లి, అగరాలరెండు పంచాయతీలలో ఇప్పటివరకు 85 మంది మహిళలు శిక్షణ కార్యక్రమానికి పేర్లను నమోదు చేసుకున్నారుమహిళల ఆర్థిక ఎదుగుదల కూటమి ప్రభుత్వ లక్ష్యం పులివర్తి నాని అన్నారు. ప్రతి ఒక్క మహిళ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనిఉచిత కుట్టు శిక్షణ అనంతరం కుట్టుమిషన్లను ఉచితంగా అందిస్తామని పులివర్తి నాని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ బీసీ కార్పొరేషన్ సహకారంతో ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని ఐతేపల్లెలో ప్రారంభించామని ఆయన తెలిపారు. గత ఐదు సంవత్సరాల వైసిపి ప్రభుత్వ పాలనలో 30 సంవత్సరాల అభివృద్ధి వెనక్కు వెళ్లిందని అన్నారు. మహిళల ఆర్థిక ఎదుగుదల కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. మహిళలకు వివిధ రకాల ఉపాధి అవకాశాలను కల్పిస్తూ వారి ఆర్థిక ఎదుగుదలకు దోహదపడుతున్నామని అన్నారు. అందులో భాగంగానే ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని ఏపీ బీసీ కార్పొరేషన్ వారి సహకారంతో ఐతేపల్లి,ఆగరాల పంచాయతీలలో ప్రారంభించినట్లు తెలిపారు. మహిళలు ఇంటి వద్ద ఉండి తమ సంపాదనను పెంపొందించు కునేందుకు ఈ ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు. ఉచితంగా కుట్టు శిక్షణ ఇచ్చిన అనంతరం కుట్టు మిషన్లను ఉచితంగా అందించ నున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే 198వజయంతిఉత్సవాలు..!

ప్రజాభూమి,చంద్రగిరి:



మహాత్మ జ్యోతిరావు పూలే 198వజయంతి ఉత్సవాలను జ్యోతిరావు పూలేఆశయ సాధన సమితి ఆధ్వర్యం లో చంద్రగిరి బస్టాండ్ పరిధిలోని టవర్ క్లాక్ వద్దజ్యోతిరావు పూలే చిత్రపటాన్నికి పూలమాలవేసి పూజలు నిర్వహించి ఘనంగానివాళులర్పించారు. ఈసందర్భంగాఅధ్యక్షులు కె. వెంకటముని మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావుగా పూలే అంటరానితనాన్ని రూపుమాపి, బడుగు, బలహీనులకు అణగారిన వర్గాలకు అనేక రకాలుగా సేవా కార్యక్రమాన్ని అందించిన ఘనత మహాత్మ జ్యోతిరావు పూలేదని చెప్పారు. ప్రధాన కార్యదర్శి రాగూరు చంద్రశేఖర్ మాట్లాడుతూ సామాజికోద్యమాలకుఅదుడై స్వేచ్ఛ,సమానత్వం,ఐక్యమత్య సమాజం కోసం అనునిత్యం శ్రమించారు .సమాజంలో సగభాగమైన స్త్రీలు నిరక్షరాస్యులుఅయితే ఈ సమాజం ఎలా అభివృద్ధి చెందుతుందని, స్త్రీలు విదా ్యవంతులు కావాలనిముందుగా తన భార్య సావిత్రిబాయిని పాఠశాలకు పంపి అందరికీ ఆదర్శంగా నిలిచిన వ్యక్తి జ్యోతిరావు పూలే అన్నారు. అన్ని కులాల వారు చదువుకునేలా పాఠశాలలను స్థాపించి విద్యాభివృద్ధికి కృషి చేశారన్నారు. అనంతరం ఎస్.విశ్వనాథ్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే బలహీన వర్గాలకు చెందినటువంటి మహిళలకు అందరికీ విద్యా విధానం నేర్పించుటలో ఆ రోజుల్లో వీరిదే పైచేయని చెప్పారు. కేశవులు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహ ఏర్పాటుచేసేందుకు స్థలమునుకేటాయించాలని ఎమ్మార్వోనుకోరాలనితెలిపారు. ఈ కార్యక్రమంలో శంకర్ , రామారావు, మాజీ సర్పంచ్ మురగయ్య, రామ్మూర్తి, సంగీతం దొరస్వామి,వెంకటాద్రి,టి ఏప్రసాద్ పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయుడు జ్యోతిరావు పూలే
### -జయంతి వేడుకల్లో నాయకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



దేశ స్వాతంత్ర్య సమరయోధుల్లో ఆదర్శనీయుడు జ్యోతిరావ్ పూలే అని మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్ తో పాటు పలువురు నాయకులు పేర్కొన్నారు. పూలే జయంతిని పురస్కరించుకుని వివిధ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు శుక్రవారం పట్టణం లోని సూగూరు అంజినేయ ఆలయ సమీపంలో ఉన్న మహాత్మ జ్యోతిరావ్ పూలే విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు జ్యోతి రావ్ పూలే దేశానికి చేసిన సేవలు, స్త్రీ విద్యకు చేసిన కృషి గూరించి కొనియాడారు. జ్యోతిరావు పూలే అణచివేతకు గురైన బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి, వారి సాధికారత కోసం కృషి చేసిన మ హనీయుడని, వివక్ష, పేదరికం, ఆర్థిక అసమానతలను నిర్మూలించడానికి ఎంతో కృషి చేశారు. పూలే వితంతు పునర్వివాహం గురించి చైతన్యం తీసుకు వచ్చారన్నారు. శూద్రులకు చదువు నేర్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సతీష్ కుమార్, అంజలి, రాష్ట్ర వాల్మీకి డైరెక్టర్ బేవిన హల్లి ఆనంద్, రాష్ట్ర కురుబ కార్పోరేషన్ డైరెక్టర్ పరిమళ, లీగల్ సెల్ అధ్యక్షుడు శివ శంకర్, టీడీపీ నాయకులు అమర్ నాథ్, నెట్టప్ప, వెంకటేష్, ప్రెస్ వెంకటేష్, దుర్గా నవీన్, డైమండ్ బాబా, సుమో శీనా, మురళీ దేశాయ్, అంజాద్, రవీంద్ర, బుస ప్రసాద్, రవి, అంజి, కిరికెర మాజీ సర్పంచ్ రాము, బీజేపీ నాయకులు ఆదర్శ్, పార్థ సారథి, టిడిపి తెలుగు మహిళా నాయకురాలు వెంకటలక్ష్మి, చెన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH.and Published from D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH Editor :A.RAMAMOHANREDDY,CELL: 9502116677